FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్
పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :195 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శనివారం- 07 - మార్చి - 2026

## రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వాడుకోవడం సరికాదన్న రోజా



- కూటమి నేతలు పుణ్యక్షేత్రాల ప్రతిష్టను దిగజార్చుతున్నారని మండిపాటు
- హామీలు నేరవేర్చలేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని హితవు

అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ లబ్ధి కోసం దేవుడిని, ఆలయాల ప్రతిష్టను వాడుకోవడం తగదని హితవు పలికారు. మిగతా..2లో

## పశ్చిమాసియాలో యుద్ధం.. శంషాబాద్ నుంచి 12 విమానాలు రద్దు



- గల్ఫ్ దేశాలకు వెళ్లవలసిన విమానాలు రద్దైనట్లు అధికారులు వెల్లడి
- గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన 12 కూడా విమానాలు రద్దయ్యాయన్న అధికారులు
- ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన విమానాలు రద్దు

హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లవలసిన 12 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు ఆర్జీఐఏ అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియాలో మిగతా..2లో

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు




- ★ కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
- ★ గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- ★ రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- ★ పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు

- చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
- ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.




హైదరాబాద్, మార్చి 06: చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి




హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదుర వుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపో యాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని

## దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి




- ★ నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- ★ రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయన్న షా

## పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు- ఖతార్ లోని భారతీయులకు ట్రావెల్ అడ్వైజరీ

- తీవ్రమవుతున్న ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం
- ఖతార్ లోని భారతీయులకు కీలక ప్రయాణ మార్గదర్శకాలు ఇచ్చిన దోహాలోని భారత రాయబార కార్యాలయం




ఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ఖతార్ లోని ప్రవాస భారతీయులకు దోహాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం కీలక అడ్వైజరీ జారీ చేసింది. వీసా, ట్రాన్సిట్ , ప్రయాణాల విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఖతార్ లో చిక్కుకుపోయిన భారతీయులకు సౌదీ అరేబియా మీదుగా ప్రయాణించేందుకు తాత్కాలిక ట్రాన్సిట్ వీసా సౌకర్యాన్ని కల్పించేందుకు రిజిస్ట్రేషన్ లింక్ ను అందుబాటులోకి తెచ్చింది. "సౌదీ అరేబియా నుంచి బయటకు వెళ్లేందుకు కన్ఫార్మ్ టికెట్లు ఉండి, ప్రస్తుతం ఖతార్ లో చిక్కుకున్న భారతీయులకు తాత్కాలిక ట్రాన్సిట్ వీసా సౌకర్యం కల్పిస్తాం.

### దోహాలోని భారత రాయబార కార్యాలయం

ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీ చేసిన ప్రకటనను కూడా ఇండియన్ ఎంబసీ ఊటంకించింది. గడువు ముగిసిన లేదా ముగియనున్న అన్ని రకాల ఎంట్రీ వీసాలను నెలపాటు పొడిగించినట్లు పేర్కొంది. అయితే ఇది 2026 ఫిబ్రవరి 28 నుంచి అమల్లోకి వస్తుందని

## 15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు
## ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

**వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లు- ట్రంప్‌పై సంచలన ఆరోపణలు**

ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన ఎప్ స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కొత్త పత్రాలు మరోసారి చర్చకు దారితీశాయి. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని ఫైళ్లను తాజాగా అమెరికా న్యా శాఖ (డీఓజే) విడుదల చేసింది. ఈ పత్రాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై తీవ్ర ఆరోపణలు ఉన్నట్లు వెల్లడవడంతో అమెరికా రాజకీయాల్లో మళ్లీ పెద్ద చర్చ మొదలైంది. న్యాయశాఖ విడుదల చేసిన తాజా పత్రాల ప్రకారం, ఒక మహిళ 2019లో ఎఫ్ బీఐ అధికారులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక ఆరోపణలు చేసింది. తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయసులో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను న్యూయార్క్ లేదా న్యూజెర్సీ ప్రాంతాలకు తీసుకెళ్లి ట్రంప్‌కు పరిచయం చేశాడని ఆమె తెలిపినట్లు పత్రాల్లో పేర్కొన్నారు. ఆ తర్వాత



ట్రంప్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె ఆరోపించింది.

### మొత్తం 47 వేలకుపైగా పత్రాల విడుదల

ఆమె వివరాల ప్రకారం, ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని, తనను బలవంతం చేయడానికి ప్రయత్నించాడని ఎఫ్‌బీఐ అధికారులకు తెలిపింది. ఆ సమయంలో తనను కాపాడుకోవడానికి ట్రంప్‌ను నోటితో కొరికినట్లు మిగతా..2లో

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది




- ★ అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ
- ★ తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- ★ వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




- ▶▶ పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు
- ▶▶ 13 ఏళ్ల లోపువారు సామాజిక మాధ్యమాలు వాడకుండా నిషేధిస్తున్నామని 16 ఏళ్ల వారి విషయంపైనా ఆలోచిస్తున్నామని వెల్లడి

అమరావతి : ఏపీలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తమ రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త చర్యను చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు వెల్లడించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో మిగతా..2లో

## శాసనమండలికి వచ్చిన బొత్సను ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

- ఇటీవల అనారోగ్యం పాలైన బొత్స సత్యనారాయణ
- పూర్తి ఆరోగ్యంతో బొత్స సభకు రావడం సంతోషంగా ఉందన్న లోకేశ్
- లోకేశ్ కి ధన్యవాదాలు తెలిపిన బొత్స



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఈరోజు ఒక ఆసక్తికరమైన, ఆరోగ్యకరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఇటీవల వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదని. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయని అన్నారు. దావోస్ లో వెల్లడించిన మంత్రి లోకేశ్: ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై మంత్రి నారా లోకేశ్ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే కొద్ది రోజుల క్రితం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బాలబాలికలు సోషల్ మీడియా వినియోగించకుండా నియంత్రించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని అసభ్య దూషణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన వారిని వదిలిపెట్టకుండా నియంత్రించగలిగామని గుర్తు చేస్తూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఏపీని అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### శాసనమండలికి వచ్చిన బొత్సను
## ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

అనారోగ్యం నుంచి కోలుకున్న ఆయన ఈరోజు సభకు హాజరయ్యారు. బొత్స సభలోకి రాగానే మంత్రి నారా లోకేశ్ ఎంతో ఆత్మీయంగా స్పందిస్తూ, 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు. తొలుత బొత్స గమనించకపోవడంతో, మండలి చైర్మన్ మోషేను రాజు జోక్యం చేసుకుని మంత్రి మిమ్మల్ని పలకరిస్తున్నారని తెలియజేశారు. "గురువుగారు (బొత్స) చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన మళ్ళీ పూర్తి ఆరోగ్యంతో సభకు రావడం చాలా సంతోషంగా ఉంది" అని లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ కి బొత్స ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా వైరిపక్షాలైనప్పటికీ, వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో లోకేశ్ చూపిన ఈ గౌరవం సభలో అందరినీ ఆకట్టుకుంది.

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల
## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది: పవన్ కల్యాణ్

ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

## దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి

ఢిల్లీ : దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు. "ఈ సందర్భంగా దేశప్రజలకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్స్‌రహితంగా మారుతుంది. తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కన్నవారిని భద్రతాదళాలు పూర్తిగా ఓడించి తమ ఆధిపత్యం చాటుకున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భద్రతాదళాలకు ఇది అతిపెద్ద విజయం కానుంది."- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

### పశ్చిమాసియాలో యుద్ధం..
## శంషాబాద్ నుంచి 12 విమానాలు రద్దు

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలతో పాటు గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన విమానాలు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 23 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీనితో విమానయాన సంస్థలకు రూ.100 కోట్ల డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇది భారత కరెన్సీలో సుమారు రూ.9,165 కోట్లు. భారత విమానయాన సంస్థలపై కూడా ఈ ప్రభావం అధికంగానే ఉంది.

### రాజకీయ లబ్ధి కోసం దేవుడిని
## వాడుకోవడం సరికాదన్న రోజా

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వస్తున్న ఆరోపణలు అసత్యమని, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాజకీయం చేయడానికి వేరే అంశాలు లేకనే దేవుడిని, ఆలయాలను వివాదాల్లోకి లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల, శ్రీశైలం, అన్నవరం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల ప్రతిష్ఠను కూటమి నేతలు దిగజార్చుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హోం మంత్రి వంటి ఉన్నత స్థానాల్లో ఉన్న వారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. శాసనమండలి చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి కులం, మతం గురించి మాట్లాడటం అత్యంత విచారకరమని వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో తమ వైపు తప్పు లేదని ప్రభుత్వం భావిస్తే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఎద్దేవా చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు అసత్య ప్రచారాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

### బ్లూస్పారో.. అంతరిక్షం
## అంచు నుంచి దూసుకొచ్చి.. ఖమేనీని టార్గెట్ చేసి..!

ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో తమ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకోల్పోవడంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. దాంతో పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఖమేనీని అంతం చేయడానికి ఇజ్రాయెల్ బ్లూ స్పారోను ఉపయోగించిందని తెలుస్తోంది. ఫైటర్‌జెట్ నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణిని.. మిస్సైల్ ఫ్రమ్ స్పేస్‌గా అభివర్ణిస్తుంటారు. ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ బ్లూస్పారో 2,000 కి.మీ.దూరంలో ఉన్న లక్ష్యాన్ని ఛేదించగలదు. 6.5 మీటర్ల పొడవు, 1.9 టన్నుల బరువు ఉంటుంది. యుద్ధ విమానం నుంచి ఈ అధునాతన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిస్తారు. అది బయటకు దూసుకురాగానే భూవాతావరణం అంచుకు వెళ్లి.. తిరిగి అక్కడి నుంచి భూమి మీద ఉన్న లక్ష్యాన్ని టార్గెట్ చేస్తుంది. అందుకే దీనిని 'మిస్సైల్ ఫ్రమ్ స్పేస్'గా పిలుస్తుంటారు. ఇది చాలాసార్లు శబ్ద వేగంతో నిలువుగా టార్గెట్ మీదకు పడిపోతుంది. దాంతో గగనతల రక్షణ వ్యవస్థలు దానిని గుర్తించి స్పందించడానికి సమయం ఉండదు. ఈ వ్యవస్థలు పైనుంచి నిటారుగా వచ్చే వాటిని అంత సులభంగా గుర్తించలేవు.

ఇరాన్ చౌక డ్రోన్లకు.. ఉక్రెయిన్ క్వాడ్‌కాప్టర్‌తో జవాబు

శత్రుదేశాల నుంచి వచ్చే బాలిస్టిక్ మిస్సైళ్లను అడ్డగించేందుకు ఇజ్రాయెల్ యారో మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దాని టెస్టింగ్ కోసం ఈ స్పారో క్షిపణులను తయారుచేసింది. ఇందులో బ్లూ, బ్లాక్, సిల్వర్ స్పారో అని మూడు రకాల క్షిపణులు ఉన్నాయి. తొలుత వీటిని టెస్టింగ్ కోసమే తీసుకువచ్చినప్పటికీ.. తర్వాత వాటిని శత్రుదేశాలపైనా ప్రయోగిస్తోంది. అతి తక్కువ సమయంలో అత్యంత కచ్చితత్వంతో చేసే దాడులకు బ్లూ స్పారో బాగా సరిపోతుందని రక్షణరంగ నిపుణులు చెప్తున్నారు. ఇప్పుడు ఇదే ఖమేనీ సహా ఇతర ఉన్నతాధికారులు సమావేశమైన కాంపౌండ్‌ను ఢీకొట్టింది. ఫిబ్రవరి 28 ఉదయం 7.30గంటల సమయంలో ఇజ్రాయెలీ ఎఫ్-15 యుద్ధ విమానాలు, ఇతర ఎయిర్‌క్రాఫ్ట్‌లను

## 15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

### మొదటి పేజి తరువాయి

కూడా పేర్కొన్నట్లు పత్రాల్లో నమోదు చేశారు. ఆ ఘటన తర్వాత ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దని తనకు మరియు తన కుటుంబ సభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఆమె చెప్పినట్లు వెల్లడైంది. ఈ ఆరోపణలన్నీ 2019లో ఎఫ్‌బీఐ విచారణ సమయంలో నమోదు చేసిన ఇంటర్వ్యూలో భాగంగా ఉన్నట్లు న్యాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అప్పట్లో సేకరించిన పలు ఫిర్యాదులు, ఇంటర్వ్యూలు, వాంగ్మూలాలను పరిశీలించిన తర్వాత మొత్తం 47 వేలకుపైగా పత్రాలను తాజాగా విడుదల చేసినట్లు తెలిపారు. అయితే ఈ కేసులోని కొన్ని పత్రాలపై భిన్నాభిప్రాయాలు కూడా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గతంలో విడుదలైన కొన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లలో ఈ మహిళ చేసిన ఆరోపణలు నిర్ధారణ కాలేదని, కొన్ని వర్గాలు వాటిని అసత్యంగా పేర్కొన్నాయని తెలిపారు. అందుకే ఆ వివరాలను మళ్లీ పరిశీలనకు పంపినట్లు పేర్కొన్నారు. అనంతరం తుది పరిశీలన పూర్తయిన తర్వాతే తాజా పత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు న్యాయశాఖ వెల్లడించింది.

పారదర్శకంగా విడుదల చేయాలని డిమాండ్



ఇదిలా ఉండగా, ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైళ్లను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఎలా నిర్వహిస్తోందన్న అంశంపై అమెరికాలో రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీ నాయకులు ఈ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కేసుకు సంబంధించిన అన్ని వివరాలను ప్రభుత్వం పూర్తిగా వెల్లడించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. డెమోక్రాట్ నేతల అభిప్రాయం ప్రకారం, ఎప్‌స్టీన్ కేసు చాలా పెద్ద అంతర్జాతీయ కుంభకోణం. ఇందులో ప్రభావవంతమైన వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అందువల్ల ఈ కేసుకు సంబంధించిన ప్రతి పత్రాన్ని పారదర్శకంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ ఆరోపణలను ట్రంప్ ఖండించారు. తనకు ఎప్‌స్టీన్ ఫైళ్లతో ఎలాంటి సంబంధం లేదని ఆయన గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఎప్‌స్టీన్ కేసు ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించింది. బాలికలను మోసం చేసి లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ఎప్ స్టీన్ 2019లో అరెస్టయ్యాడు. అదే ఏడాది జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడంతో ఈ కేసు మరింత వివాదాస్పదమైంది. ఎప్‌స్టీన్ కేసులో ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖుల పేర్లు వినిపించాయి. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు ఇలా అనేక మంది పేర్లు ఈ కేసు చర్చల్లో వెలుగుచూశాయి. అయితే అందులో ఎవరి పాత్ర ఎంత అన్నది పూర్తిగా నిర్ధరణ కాలేదని విచారణ సంస్థలు అప్పట్లో పేర్కొన్నాయి.

### పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు
## ఖతార్ లోని భారతీయులకు ట్రావెల్ అడ్వైజరీ

### మొదటి పేజి తరువాయి

స్పష్టం చేసింది. అయితే పరిస్థితులను బట్టి దీనిని మరింత పొడిగించే అవకాశం ఉంది.

**భూమార్గం ద్వారా!**

అత్యవసర పరిస్థితుల్లో ఖతార్ నుంచి సౌదీ అరేబియాలకు వెళ్లేందుకు 'సాల్వా' అనే భూసరిహద్దు మార్గం ఉంది. ప్రస్తుతం అది తెరిచే ఉందని భారతీయులకు రాయబార కార్యాలయం సమాచారం అందించింది. అమెరికా, బ్రిటన్ లేదా స్కెంజెన్ వీసాలను (కనీసం ఒక్కసారైనా వాడి ఉండాలి) కలిగి ఉన్న భారతీయులు సౌదీ అరేబియాలో 'వీసా ఆన్ అరైవల్' పొందవచ్చని తెలిపింది. ఇతరులు మాత్రం నిర్ణీత నియమాలు, ప్రక్రియల ప్రకారం సౌదీ వీసాకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ సమయంలో ఖతార్ కు వచ్చిన విమాన టికెట్లు, సౌదీ నుంచి బయటకు వెళ్లేందుకు ఉన్న కన్ఫార్మ్ డ్ టికెట్ కాపీలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే సాల్వా భూ సరిహద్దు వరకు, అక్కడి నుంచి విమానాశ్రయం వరకు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లను అభ్యర్థులే చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు కనీసం 48 గంటల సమయం పడుతుందని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

**భద్రత ముఖ్యం!**

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారతీయులు అందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని భారత రాయబార కార్యాలయం కోరింది. ముఖ్యంగా కిటికీలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఖతార్ అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. తాజా వివరాల కోసం ఇండియన్ ఎంబసీ సోషల్ మీడియా ఖాతాలను (ఎక్స్ , ఫేస్ బుక్ , ఇన్ స్టాగ్రామ్ )లను ఫాలో కావాలని స్పష్టం చేసింది. ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఖతార్ గగనతలం మూసివేశారు. దీనితో విమాన సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అందువల్ల ప్రయాణికులు తమ విమానయాన సంస్థలతో సంప్రదించాలని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. ఖతార్ ఎయిర్ వేస్ 2026 మార్చి 7 నుంచి 9 వరకు (దోహా కాలమానం ప్రకారం) అప్ డేట్స్ ఇస్తుందని తెలిపింది. భారతీయుల కోసం తమ ఎంబసీ 24/7 అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

**దీర్ఘకాలిక యుద్ధం తప్పదా?**

దాదాపు వారం రోజుల క్రితం ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీని అతని కార్యాలయంలోనే అంతం చేశాయి. దీనితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. పశ్చిమాసియాలో అమెరికా దళాలకు ఆశ్రయం ఇచ్చిన దేశాలపై కూడా దాడులు చేస్తోంది. దీనితో యుద్ధం తీవ్రమైంది. ఈ నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ కూడా దాడులను మరింత ఉద్ధృతం చేశాయి. తాజాగా అమెరికా రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని, అయితే తాము తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

### మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక



ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

## గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు

### మొదటి పేజి తరువాయి

వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక



సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు.

## ప్రపంచ దేశాల ముంగిట పెను సంక్షోభం.. చమురు ధర 150 డాలర్లు అయ్యే అవకాశం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని దెబ్బ తీసేలా కనిపిస్తోంది. గల్ఫ్ దేశాల నుండి చమురు సరఫరా నిలిచిపోతే, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 150 డాలర్ల(భారతీయ కరెన్సీలో సుమారు రూ.13783)కు చేరుకోవచ్చని ఖతార్ ఇంధన శాఖ మంత్రి సాద్ అల్-కాబీ హెచ్చరించారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల వల్ల తాము అంగీకరించిన ఒప్పందాల ప్రకారం చమురు సరఫరా చేయలేమని (ఖీశీతీఛెవ మీఱవబతీవ) గల్ఫ్ దేశాలు ప్రకటించే అవకాశం ఉందని కాబీ తెలిపారు. "యుద్ధం ఇలాగే కొనసాగితే, రాబోయే కొద్ది రోజుల్లో ఎగుమతిదారులు అందరూ తమ చేతులెత్తేయక తప్పదు. చట్టపరమైన బాధ్యతల నుండి తప్పుకోవడానికి ఇది తప్ప వారికి మరో మార్గం లేదు," అని ఆయన 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

**ఖతార్ ఎల్ఎన్‌జీ ప్లాంట్‌పై దాడి:**

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరాదారు అయిన ఖతార్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఖతార్‌లోని అతిపెద్దదైన రాస్ లఫాన్ ఎల్ఎన్‌జీ ప్లాంట్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఈ దాడి కారణంగా జరిగిన నష్టాన్ని ఖతార్ ఎనర్జీ ఇంకా అంచనా వేస్తోంది. మరమ్మతులు పూర్తి కావడానికి



ఎంత సమయం పడుతుందో ఇప్పుడే చెప్పలేమని మంత్రి వెల్లడించారు. యుద్ధం ఇప్పుడే ఆగిపోయినా, తిరిగి ఎగుమతులు సాధారణ స్థితికి రావడానికి వారాలు లేదా నెలలు పట్టవచ్చు. ఖతార్‌కు ఉన్న 128 ఎల్ఎన్‌జీ నౌకలలో ప్రస్తుతం కేవలం 6 లేదా 7 మాత్రమే సరుకును లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలినవన్నీ వివిధ ప్రాంతాల్లో చెల్లాచెదురుగా ఉండిపోయాయి. దాడుల ముప్పు పొంచి ఉండటంతో కేవలం 24 గంటల్లోనే 9,000 మంది ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. "మా సైన్యం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చే వరకు మరియు పూర్తిస్థాయిలో కాల్పుల విరమణ జరిగే వరకు మేము ఉత్పత్తిని ప్రారంభించలేం. మా సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టలేం," అని సాద్ అల్-కాబీ స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## అంతులేని అమెరికా అమానుషాలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అగ్ర నాయకులను హతమార్చాయి. చిన్నారులపై బాంబులు వేయడంతో సహా ఇరాన్ ప్రజలను పలు విధాల భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసిందేనని ఈ భయానక అమానుషాలను చూస్తే అనిపిస్తోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థుల శిబిరాల పైన బాంబులు వేసి, మూకుమ్మడి హత్యలు చేయడం ఇజ్రాయెల్‌కు పరిపాటి. ఇరాన్‌లోనూ అటువంటి ఘోరాలు చేస్తున్నా ఇరానియన్లు తమను విమోచన ప్రదాతలుగా ఆహ్వానిస్తారని అమెరికాఇజ్రాయెల్ ద్వయం విశ్వసిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 సంవత్సరాల్లో, అనేక దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా ప్రయత్నించింది. ఈ క్రమంలో సంభవించిన ఏ ఒక్క యుద్ధంలో కూడా అమెరికా గెలవలేదు. ఊహకందనంత మారణహోమం తర్వాత కూడా అమెరికా తోక ముడుచుకుని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వియత్నాం, అఫ్ఘానిస్థాన్‌లో అమెరికాకు ఎదురైన పరాజయాలే అందుకు ఉదాహరణలు. నిన్నగాక మొన్న వెనెజువెలా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకువెళ్లారు. ఆ చర్య అమెరికా దురహంకారానికి ప్రతీక. సద్దాం హుస్సేన్‌ను భయంకరంగా ఉరితీశారు. లిబియా అధినేత గడాఫీని నడిరోడ్డు మీద హతమార్చారు. ఒసామాబిన్ లాడెన్‌ను అమెరికా సైనికులు కాల్చి చంపారు. ప్రపంచ ప్రజలు ఈ ఘటనలను టెలివిజన్‌లో చూశారు. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ప్రతి ఒక్కరినీ నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తామని ఆ చర్యల ద్వారా ప్రపంచ దేశాలను అమెరికా హెచ్చరించింది. తొలుత తమకు నమ్మకస్తుడైన మిత్రుడిగా ఉండి, ఆ తరువాత తమ ప్రయోజనాలను దెబ్బతీసినందుకు ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ మెడ విరగ్గొట్టారు. అమెరికా సమకూర్చిన ఆయుధాలను కుర్దులకు వ్యతిరేకంగా సద్దాం ప్రయోగించాడు. వారిని ఊచకోత కోశాడు. ఆ హత్యాకాండను ఆపేందుకు అమెరికా ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పైగా అమెరికా విషవాయువులను తయారుచేసే యంత్రాంగాలనూ సమకూర్చింది. కుర్దులకు వ్యతిరేకంగా జరిగిన అమానుష హత్యాకాండకు సద్దాం మాత్రమే బాధ్యుడు కాడు. అతడిని ప్రోత్సహించిన అమెరికా అధ్యక్షులు రీగన్, బుష్ (సీనియర్) కూడా బాధ్యులే. లిండన్ జాన్సన్, జనరల్ వెస్ట్‌మోర్‌ల్యాండ్, రాబర్ట్ మెక్‌నమారా, రిచర్డ్ నిక్సన్‌లు వియత్నాంలో జరిగిన దారుణాలకు పరోక్షంగా ప్రత్యక్షంగా కారకులే. మరి ఆ పెద్దమనుషులను ఎందుకు ఉరితీయలేదు? కనీసం వీళ్లెవ్వరి మీద కేసులు కూడా నమోదు కాలేదు కదా. పాట్రిస్ లుముంబ, సాల్వడార్ అలెండే (చిలీ), చేగువేరా (క్యూబా) మొదలైన నాయకుల హత్యలు; ఇండోనేసియాలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, లక్షలాది కార్యకర్తలు, మద్దతుదారుల హత్యలు; వియత్నాం, కంబోడియా, లావోస్ ప్రజల దారుణ హత్యలు సీఐఏ పర్యవేక్షణలోనే జరిగాయి. తాలిబాన్‌కు మద్దతు ఇచ్చినందుకు, అల్‌ఖైదాను సృష్టించినందుకు బాధ్యులైన అమెరికా అధ్యక్షులను ఉరితీశారా? అఫ్ఘానిస్థాన్ మొత్తాన్ని నాశనం చేసి మరీ నిష్క్రమించారు కదా. సరే, పాలస్తీనియన్ల రక్తం తమ చేతులకు అంటని అమెరికా అధ్యక్షుడు ఒక్కరైనా ఉన్నారా? ఎంత మంది నియంతలను అమెరికా తన అక్కున చేర్చుకోలేదు? మార్కోస్ (ఫిలిప్పీన్స్), సమోజా (నికరాగ్వా), బాటిస్టా (క్యూబా), సుహార్తో (ఇండోనేషియా) మహా నరహంతకులు. వీరందరినీ వాషింగ్టన్ ప్రభువులు సమాదరించారు. సీఐఏ పర్యవేక్షణలో వారికి రక్షణ కల్పించారు. లక్షలాది ప్రజల హత్యలకు బాధ్యులైన ఈ నరహంతకులే అమెరికాకు స్నేహితులు! బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయసూత్రాలను అమెరికా అధ్యక్షులకూ వర్తింపజేస్తే వారిలో ప్రతి ఒక్కరూ ఉరిశిక్షకు అర్హులే. చిలీ అధ్యక్షుడు పినోచెట్ కనీసం 30 వేల మంది మేధావులను హతమార్చాడు. ప్రెసిడెంట్ జార్జ్ బుష్ (సీనియర్), జేమ్స్ బేకర్ సీఐఏ హెడ్ ఆఫీస్ నుంచి చిలీలో జరిగిన మారణహోమాన్ని నేరుగా పర్యవేక్షించారు. బాగ్దాద్ సూత్రం ప్రకారం పినోచెట్, అతని జనరల్స్‌ను కనీసం 200 సార్లు ఉరితీయాల్సింది. అదే విధంగా 1970 నుంచి 2000 వరకు అమెరికా అధ్యక్షులు, సీఐఏ అధికారులూ ఉరికంబం ఎక్కి ఉండాల్సింది. ఇది వినడానికి ఎంత భయంకరంగా ఉన్నా ఈ 'న్యాయ'సూత్రాన్నే ప్రపంచమంతటికీ అమెరికా వర్తింపజేసింది. అమెరికా నుంచి నిరంతర మద్దతును పొందిన ఏరియల్ షారోన్, లెబనాన్‌లోని షటిలా, సబ్రా క్యాంప్‌లలో పాలస్తీనా పౌరులను హత్య చేశారు. 70 ఏళ్లుగా పాలస్తీనా జనాభాపై క్రూరమైన దౌర్జన్యాలకు పాల్పడినందుకు ఇజ్రాయెల్, రక్షణ మంత్రులు లేదా సైనికులు ఎవరూ ఉరితీయబడలేదు.

## ఎగుమతులు... ప్రత్యామ్నాయ గమ్యాలు మేలు



ట్రంప్ టారిఫ్‌లను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో మన ఎగుమతులు మళ్లీ పుంజుకునే అవకాశముందని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య(ఫియో) డైరెక్టర్ జనరల్, సీఈవో డాక్టర్ అజయ్ సహాయ్ పేర్కొన్నారు. అయితే, ఎగుమతిదారులు ఒకే దేశంపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ గమ్యస్థానాల వైపు దృష్టి సారించడం మేలని 'ఈనాడు' ప్రతినిధి బెజవాడ వెంకటేశ్వర్లుకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సూచించారు. ఎగుమతిదారులకు రావాల్సిన రీఫండ్‌లు, 15శాతం సర్‌ఛార్జీ వల్ల ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై పడే ప్రభావం వంటి అంశాలపై అజయ్ ఏమంటున్నారంటే...

### అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం మన ఎగుమతిదారులపై ఎలా ఉండొచ్చు?

భారతీయ ఎగుమతిదారుల్లో పోటీతత్వాన్ని పెంచడానికి ఈ తీర్పు దోహదపడగలదు. టారిఫ్‌లు ఒకేలా ఉండటం వల్ల ఇతర ఎగుమతి దేశాలతో పోటీపడే అవకాశం లభిస్తుంది. అధిక సుంకాల వల్ల నిరుడు ఏప్రిల్-డిసెంబరు మధ్య ఎగుమతులు 22శాతం తగ్గాయి. కొన్ని రంగాలకైతే బాగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అమెరికన్ కొనుగోలుదారులతో సత్సంబంధాలు, ఇండియాకు ఉన్న బలమైన సరఫరా సామర్థ్యాల వల్ల ఎగుమతులు మళ్లీ పుంజుకోగలవు. అధిక సుంకాల వల్ల ఇబ్బంది పడిన భారత కంపెనీలకు రీఫండ్‌లు ఎప్పటిలోగా రానున్నాయి? ఈ విషయంలో ఫియో సహకారం ఎలా ఉండనుంది అమెరికాలో టారిఫ్ రీఫండ్ క్లెయిములను రికార్డుల్లో ఉన్న దిగుమతిదారులే చేస్తారు. అయితే డెలివర్డ్ డ్యూటీ పెయిడ్(డీడీపీ), ల్యాండెడ్ డ్యూటీ పెయిడ్(ఎల్‌డీపీ) షరతుల కింద వస్తువులను పంపిన భారత ఎగుమతిదారులకు మాత్రం నేరుగా రీఫండ్‌లను క్లెయిమ్ చేసుకునే అర్హత ఉంటుంది. అమెరికా దిగుమతిదారులు త్వరలోనే క్లెయిముల ఫైలింగ్ ప్రారంభిస్తారని భావిస్తున్నాం. డీడీపీ/ఎల్‌డీపీ కింద ఎగుమతి చేసినవారి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పరిశ్రమ ప్రయోజనాలను కాపాడటానికి వారికి సలహా సేవలు, పత్రాల మార్గనిర్దేశనం, అవసరమైన చోట రిప్రజెంటేషన్ చేస్తాం. ట్రంప్ తాజాగా సెక్షన్-122 కింద అన్ని దేశాలపైనా టారిఫ్ విధించడం వల్ల భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పంద ప్రయోజనాలు ప్రభావితమవుతాయా? అలా జరగకపోవచ్చు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ఇతర పోటీదారుల(అధిక రేట్లు, విధానాల అనిశ్చితి ఉన్న దేశాల) కంటే మనకు టారిఫ్ స్థిరత్వం, ప్రాధాన్యం లభిస్తే ప్రయోజనకరమే. అంతర్జాతీయ వాణిజ్యంలో 'టారిఫ్ డెల్టా'(ఇతర దేశాలతో పోలిస్తే మన టారిఫ్‌కున్న తేడా) కీలకం కాబట్టి, చర్చలు కొనసాగుతాయి. ఈ సెక్షన్-122 టారిఫ్ వల్ల రాబోయే అయిదు నెలల కాలంలో అమెరికాలో బలమైన కొలుగోలుదారు సంబంధాలు ఉన్న రంగాలు ప్రయోజనం పొందనున్నాయి. విలువ జోడించిన దుస్తులు, హోమ్ టెక్స్‌టైల్స్, మ్యాన్-మేడ్ ఫైబర్ బ్లెండ్స్, పాదరక్షలు వంటి లెదర్ గూడ్స్, స్టడెడ్ ఆర్నమెంట్స్, తేలికపాటి పసిడి ఆభరణాల పరిశ్రమలకు అధిక ప్రయోజనాలు దక్కనున్నాయి. సెక్షన్-122 అమలు కాలంలో మన ఎగుమతిదారుల ప్రయోజనాల పరిరక్షణకు 'ఫియో' వ్యూహాలేంటి? ఈ తరుణంలో ఫియో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించనుంది. టారిఫ్ వర్గీకరణ, నిబంధనల అమలు, ధరల్లో మార్పులు వంటి వాటిపై రియల్ టైమ్‌లో సలహాలిస్తాం. కొనుగోలుదారులతో ఒప్పందాలు చేసుకునేలా ఎగుమతిదారులకు సాయపడతాం. ఫ్రంట్ లోడింగ్ షిప్‌మెంట్ జరిగేలా చూస్తాం. ప్రత్యామ్నాయ ఎగుమతి గమ్యస్థానాలనూ ఎగుమతిదారులకు సూచిస్తాం. మారుతున్న విధానాల నేపథ్యంలో వారికి స్పష్టత, సమన్వయం, వేగవంతమైన సేవలను ఫియో అందిస్తుంది. సెక్షన్-232 టారిఫ్‌లు ఇంకా అమల్లో ఉన్నందున ఇంజినీరింగ్ ఎగుమతిదారులు ఈ ద్వంద్వ టారిఫ్ వాతావరణం నుంచి ఎలా బయటపడగలరు? ఉక్కు, అల్యూమినియం డెరివేటివ్ ఉత్పత్తులు, వాహన విడిభాగాలు వంటి వాటిని ఎగుమతి చేసే వారు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. సెక్షన్-232కు చెందని ఉత్పత్తి విభాగాలను వైవిధ్యీకరించుకోవాలి. భాగస్వామ్య దేశాల్లో విలువ జోడించిన అసెంబ్లీ లేదా లాస్ట్‌మైల్ ప్రాసెసింగ్ అవకాశాలను పరిశీలించాలి. ఎఫ్‌టీఏ మార్కెట్లలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో రిస్క్ మేనేజ్‌మెంట్, మార్కెట్ వైవిధ్యీకరణ ద్వారా వృద్ధిని కొనసాగించవచ్చు.

### ఎగుమతిదారులు ఎలాంటి ప్రత్యామ్నాయ దేశాలపై దృష్టి పెడితే మంచిదంటారు?

జీసీసీ దేశాల్లో యూఏఈ, ఒమన్‌తో ఉన్న సీఈపీఏ ఒప్పందాల నుంచి ప్రయోజనం పొందవచ్చు. యూఏఈ, సౌదీలు లాజిస్టిక్స్, రీ-ఎక్స్‌పోర్ట్ కేంద్రాలుగా ఉన్నాయని గుర్తుంచుకోవాలి. ఐరోపా సమాఖ్యతో ఎఫ్‌టీఏ సంతకాల తరవాత వాణిజ్య సంబంధాలు ఇంకా పెరుగుతాయని భావిస్తున్నాం. ఆఫ్రికాను ఫార్మా, ఇంజినీరింగ్ వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా చూడొచ్చు. ఆసియాన్ దేశాలకు ఎలక్ట్రానిక్స్, ఇంటర్మీడియట్ వస్తువులను ఎగుమతి చేయవచ్చు. గ్లోబల్ సర్‌ఛార్జీ వల్ల ఇంతవరకు సుంకం లేని ఫార్మాసూటికల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ప్రభావం పడుతుందా? నిత్యావసర ఔషధాలకు గిరాకీ మారదు కాబట్టి, అమెరికా ఆరోగ్య వ్యవస్థకు భారత్ ఒక విశ్వసనీయ సరఫరాదారుగా కొనసాగుతుంది. ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు, ఇంటర్మీడియట్ వస్తువుల్లో తక్కువ మార్జిన్లే ఉంటాయి కాబట్టి, సర్‌ఛార్జీ అమలైతే వీటిపై ప్రభావం ఉండవచ్చు. అయితే, సర్‌ఛార్జీ అన్ని దేశాలపైనా ఉంటుంది. అందుకని టారిఫ్ కన్నా సరఫరా వ్యవస్థ, విలువ జోడింపు, కొనుగోలుదారులతో సంబంధాలు వంటివే కీలకమవుతాయి. చమురు కొనుగోళ్లను రష్యా నుంచి అమెరికాకు మార్చడం వల్ల కలిగిన లబ్ధి ఏంటి? భారత్ తన ఇంధన వ్యూహాన్ని మార్చుకోవడం వల్ల వ్యూహాత్మక స్వతంత్రత వచ్చింది. అమెరికాతో బేరమాడే మన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లయింది. అయితే వాణిజ్య విధాన నిర్ణయాలు దేశ రాజకీయ, ఆర్థిక అంశాలను మారుస్తాయి. భాగస్వామ్య దేశాల్లోని భౌగోళిక రాజకీయ అంశాలూ మనపై ప్రభావం చూపుతాయి. అందుకోసం అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో భారత్ మరింత కీలకపాత్ర పోషించాలి. ఒక ఉత్పత్తి కేంద్రంగా ఇండియా తన పరిమాణాన్నీ, విశ్వసనీయతనూ, అన్ని రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాలనూ పెంచుకోవడం ముఖ్యం. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం మన ఎగుమతులను దెబ్బతీయొచ్చు కదా? అంతర్జాతీయ లాజిస్టిక్స్ మార్గాలపై ఇప్పటికే ప్రభావం పడింది. పశ్చిమాసియా విమాన మార్గాలన్నీ మూతపడ్డాయి. అమెరికా, ఐరోపా, ఆఫ్రికా దేశాలకు ఇవి అనుసంధానమై ఉండటంతో నిత్యావసరాలు, రత్నాభరణాలు, ఖరీదైన దుస్తులు, పళ్లూ కూరగాయలకు ఈ మార్గాలనే వినియోగిస్తున్నాం. ఇవి ఎక్కువకాలం మూతపడితే రవాణా ఖర్చులు తడిసిమోపెడు అవుతాయి. మొత్తం భారత ఎగుమతుల్లో ఎక్కువశాతం సముద్ర మార్గాల ద్వారా వెళ్తున్నాయి. హర్మ్యూజ్ జలసంధి మూసివేత ప్రభావమూ ఉంటుంది.

## మిత్ర దేశాల మౌనం.. యుద్ధంలో చేదు నిజం!



దశాబ్దాల పాటు పశ్చిమ దేశాల కళ్లలో కారం కొడుతూ.. మధ్య ప్రాచ్యంలో ఒక తిరుగులేని శక్తిగా ఎదిగిన ఇరాన్ నేడు ఉనికి కోసం పోరాడుతున్నది. మొదటినుంచి అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరాన్ రెండు అంశాలపై ఆధారపడింది. ఒకటి తన వద్ద ఉన్నఅపార మైన క్షిపణి సంపత్తి.. రెండోది అగ్రరాజ్యాలైన రష్యా, చైనాల వెన్నుదన్ను.. కానీ, ఎవరూ ఊహించని విధంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేయడం.. సుప్రీం లీడర్ ఖమేనీ నేలకొరగడంతో ఇరాన్ కోలుకోలేని విధంగా దెబ్బతింది. ఆ దేశంపై వైమానిక దాడులు జరుగుతున్నా.. ఇరాన్ మిత్ర దేశాలు మౌనంగా ఉండటం.. ఇరాన్ ప్రజలనే కాదు ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తోంది. రష్యా, చైనాతో పాటు మిత్ర దేశమైన భారత్ కూడా మౌనంగా ఉండటానికి కారణాలు ఏంటి?

**సిరియా బంధం.. రష్యాకు ప్రతిబంధకం!**

ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న రష్యాకు ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు సరఫరా చేసిన మాట వాస్తవం. ఇప్పుడు ఇరాన్ కష్టాల్లో ఉన్నా.. రష్యా నేరుగా రంగంలోకి దిగడం లేదు. దీనికి ప్రధాన కారణం, ఇజ్రాయెల్‌తో రష్యాకు ఉన్న రహస్య దౌత్య సంబంధాలు.. సిరియాలో రష్యా ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండాలంటే ఇజ్రాయెల్ మద్దతు అవసరం. అందుకే పుతిన్ 'మధ్యవర్తి' పాత్ర పోషిస్తున్నారే తప్ప, ఇరాన్ తరపున యుద్ధం చేయడం లేదు. యుద్ధం మొదటిరోజు చేసిన గంభీర ప్రకటనలు కాస్తా మూడు, నాలుగు రోజులకు మధ్యవర్తి పాత్రకు పరిమితమయ్యాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో యుద్ధం వల్ల జరుగుతున్న నష్టాలపై వివరించినా.. ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్‌లో చివరి క్షిపణిని ధ్వంసం చేయడంతో పాటు హౌతి, హెజ్బొల్లాలను నిర్వీర్యం చేసే వరకు దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. దీంతో ఈ యుద్ధం ఏప్రిల్ నెల మధ్య వరకు ఆగేలా లేదు.

**చైనా చేతులకు 'ఆర్థిక' సంకెళ్లు..!**

చైనాకు ఇరాన్ ఒక చౌక చమురు వనరు మాత్రమే.. ఇరాన్‌తో 25 ఏళ్ల ఒప్పందం చేసుకున్నప్పటికీ, అమెరికా తో నేరుగా సైనిక ఘర్షణకు దిగడం చైనాకు ఇష్టం లేదు.. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒడిదుడుకుల్లో ఉంది. అమెరికా ఆంక్షలకు భయపడి, చైనా బ్యాంకులు ఇరాన్‌తో లావాదేవీలను నిలిపివేస్తున్నాయి. చైనా ఇరాన్ విషయంలో ఒక్క అడుగు ముందుకు వేసినా.. ప్రపంచవ్యాప్తంగా చైనా ఆస్తులను సీజ్ చేసేందుకు అమెరికాకు తాళం ఇచ్చినట్టు అవుతుంది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, దేశ భద్రతకు భంగం కలిగించడాన్ని తాము సహించమని మొదటిరోజు చేసిన తీవ్రమైన ప్రకటన కాస్తా మూడు, నాలుగు రోజులకే చల్లబడింది. అయితే, అమెరికా మాత్రం చైనా రంగంలోకి దిగితే ఎక్కడ పరిస్థితి మారుతుందోనన్న భయంతో అఫ్ఘాన్ - పాక్ యుద్ధానికి తెర లేపింది. ఎందుకంటే చైనా ఇరాన్ సరిహద్దుల మధ్య అఫ్ఘాన్, పాక్ దేశాలు ఉంటాయి. ఆయుధాలు, ఇతర సామగ్రి సరఫరా చేసేందుకు సముద్ర జలాలు అంత సురక్షితం కాకపోవడంతో రోడ్డు మార్గాన చేరే వేసే అవకాశం ఉంటుంది. అందుకే అమెరికా ఇరాన్ యుద్ధానికి ముందు అఫ్ఘాన్, పాక్ మధ్య ఘర్షణ వాతా వరణం సృష్టించింది.

### చిక్కుముడిలో భారత్.. మౌనమే వ్యూహం!

భారత్‌కు అటు ఇజ్రాయెల్ అత్యంత సన్నిహిత రక్షణ మిత్రుడు, ఇటు ఇరాన్ చారిత్రక.. వ్యూహాత్మక భాగస్వామి. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం విషయంలో భారత్ ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉంటుంది. మరోవైపు ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు భారత్‌కు ఇరాన్ ద్వారా ఆఫ్ఘనిస్తాన్, రష్యాకు దారిని ఇస్తుంది. అందుకే భారత్ ఇరాన్ యుద్ధం విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తున్నది. ఇప్పుడు భారత్‌కు అన్నింటికంటే ముఖ్యమైనది.. ఇండియా మిడిల్ ఈస్ట్, యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ). ఇది భారత్ కలల ప్రాజెక్టు.. ఇది పూర్తయితే మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు యూరప్ వరకు భారత్ తన వ్యాపారాన్ని విస్తరిస్తుంది. ఇది ఇజ్రాయెల్ మీదుగా కొనసాగుతుండటంతో ఆ దేశం పూర్తి మద్దతు అవసరం ఉన్నది. అందుకే భారత్ ఇప్పటివరకు ఏ పక్షం వహించకుండా, 'చర్చల ద్వారానే పరిష్కారం' అని చెప్తూ వస్తున్నది. యుద్ధం వల్ల సమీకరణాలు మారితే ఈ ప్రాజెక్ట్ ఆగిపోయే ప్రమాదం ఉంది. ఈ కారిడార్‌ను కాపాడుకోవడానికి అమెరికా, సౌదీ అరేబియాతో భారత్ కలిసి పని చేయాల్సి ఉంటుంది.

**ఒక పక్షం వైపు నిలబడితే.. ప్రమాదం!**

మరోవైపు యుద్ధం తర్వాత ఇరాన్‌లో పాలన గాడితప్పి.. చైనాపై ఆ దేశం ఆధారపడినా భారత్ కలలకు గండిపడే అవకాశం ఉన్నది. అందుకే ఈ వ్యవహారాన్ని భారత్ అత్యంత సున్నితమైన అంశంగా భావిస్తున్నది. మార్చి మూడో వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో భారత్ ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్ర పోషించే అవ కాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే గురువారం ఇరాన్ హోర్ముజ్ జలసంధి నుంచి భారత్, చైనాలకు చమురు సరఫరాకు అంగీకరించింది. ఇరాన్ విషయంలో భారత్ మిత్ర ధర్మం పాటించక పోవడానికి మరో ముఖ్యమైన కారణం.. అరబ్ దేశాల్లో ప్రవాస భారతీయులు. వీరు దాదాపు 90 లక్షల మంది ఉన్నారు. యుద్ధంలో ఒకవైపు నిలబడితే వారందరి జీవనోపాధిని ఫణంగా పెట్టడమే అవుతుంది. ఒక్క రాజకీయ నిర్ణయం కోటి మంది కుటుంబాల్లో కల్లోలం రేపే ప్రమాదం ఉన్నది.

**స్నేహానికి మారుతున్న అర్థం!**

భారత్‌కు మిత్రదేశం ఏది? అని దేశంలో ఎవరిని అడిగినా ముందుగా రష్యా అనే చెప్తారు. కానీ, ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు ఏ దేశమైనా సొంత కాళ్లపై నిలబడాల్సిందే.. సొంత కండబలంతో శత్రువుకు బుద్ధి చెప్పా ల్సిందే. కష్టకాలంలో ఎవరో వస్తారని ఎదురు చూసే రోజు లు ఇప్పుడు కావని అర్థం చేసుకోవాలి. అగ్రరాజ్యాల నీడలో ఎదిగే శక్తులు, తుఫాను వచ్చినప్పుడు ఆ నీడ మాయమ వుతుందని గ్రహించాలి. ఇరాన్ యుద్ధం ముగింపు ఎలా ఉన్నా, 'అంతర్జాతీయ స్నేహం' అనే మాటకు ఇప్పుడు అర్థం పూర్తిగా మారిపోయింది. మూడో ప్రపంచ దేశాలన్నీ ఈ పరిమాణాలను ఓ గుణపాఠంలా తీసుకోవాలి.

## పీఓబీ జాబితా.. కొత్త సీసాలో పాత సారా..!

గౌ. హైకోర్టు 2015లో నిషేధిత జాబితాలోని సెక్షన్ 22-ఏ (1)(ఖ) & (ఏ) కు సంబంధించి ఏ రకమైన భూములను చేర్చాలో సుదీర్ఘంగా తమ తీర్పులో వెలువరించినప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం దాని ప్రకారం జాబితా తయారు చెయ్యకపోగా, ధరణిలో అట్టి జాబితాలో అనేక తప్పులు దొర్లడం, అసలు భూ యాజమానుల ప్రమేయం లేకుండగానే వారి పట్టా భూములు అట్టి జాబితాలో చేర్చడం, వారిని డి-నోటిఫై చేసుకోవడానికి భూ యజమానులు నానా తంటాలు పడ్డారు.. అయితే అదే జాబితా ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'భూ భారతి' లోనూ కొనసాగడం, అసలు రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ విభాగం, ఏ రికార్డులను ఆధారంగా చేసుకొని జాబితా తయారీ చెయ్యాలో అన్న విషయమై సరైన మార్గ దర్శకాలు విడుదల చెయ్యకపోవడంతో, జాబితాలో అనేక అవక తవకలు జరగడం, ఇంకా తప్పులు దొర్లాయి. దానితో భూ యాజమానుల కష్టాలు మరింత పెరిగాయి.

**గత తీర్పు ప్రకారమే జాబితా తయారీ..**

ఈ నేపథ్యంలో, గౌ. హైకోర్టును బాధితులు ఆశ్రయించడంతో గతేడాది ఆగస్టు 25న వెలువరించిన ఉత్తర్వులో గతంలోని నిషేధిత జాబితా తయారీలో వెలువరించిన తీర్పునకు అనుగుణంగా సెక్షన్ 22-ఏ (1) (ఖ) & (ఏ) జాబితాను సంబంధీత అధీకృత అధికారులు తొమ్మిది వారాలలో సిద్ధం చేసి, సంబంధిత సబ్-రిజిస్ట్రార్లకు పంపాలని, అందుకు హామీగా సీఎస్ అఫిడవిట్ సమర్పించాలని, లేని ఎడల స్వయంగా సీఎస్ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించడం జరిగినది. అయితే ప్రభుత్వం ఈ జాబితాకు సంబంధించిన ఫిర్యాదులు పరిశీలించడానికి సీసీఎల్ఏ సెక్రటరీ, రిటైర్డ్ జిల్లా జడ్జీ, కమిషనర్ (సర్వే & ల్యాండ్ రికార్డ్స్)లతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని హైకోర్టు తెలపింది. అందుకు అనుగుణంగా జీవో 98 జారీ చేయడం జరిగింది.

**మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో..**

కోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు పై జాబితాలను నిర్ణీత ప్రోఫార్మలో అంటే ఖీశీతీఎ -ఓశీ ×ఎ లో తగిన దస్తావేజులను ఆధారంగా చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు కానీ, ఏ రికార్డులను ఆధారంగా చేసుకొని జాబితాను తయారు చేయాలన్న విషయమై, ముఖ్యంగా ప్రభుత్వ భూములు, లావుణి పట్టాలు, మిగులు భూముల గురించి సరైన మార్గదర్శకాలు జారీ చేయకపో వడంతో గతంలో సిద్ధం చేసిన జాబితాను అంటే 'కొత్త సీసాలో పాత సారా' లాగ తయారు చేయడం, ముఖ్యంగా సేత్వార్, ఖాస్రా పహాణీ రికార్డులలో జరిగిన మార్పులను గమనించకుండా పట్టా భూములను 'ప్రభుత్వ భూము లు'గా పరిగణించడం, అలాగే, ఒక సర్వే నెంబరులో కొంత భాగం ప్రభుత్వ భూమి ఉంటే మొత్తం భూమిని నిషేదితపు జాబితాలో చేర్చడం, దీనికి గాను సుమారు మూడు నెలల కాలాన్ని రెవెన్యూ అధికారులు మిగతా పనులు విడిచి పెట్టి అందులో మునిగి పోయినా, జాబితాను చూస్తే వారి శ్రమ వృధా కావడం జరిగిందని అర్థమవుతుంది.

**ఒక గ్రామం రికార్డులే ఉదాహరణ..**

ఇందుకు ఉదా.. మంచాల మండలోని ఆరుట్ల గ్రామం జాగీర్ గ్రామం, సర్క్యులర్ (2) శీట 1949, ప్రకారం ఎవరైతే అనుభవంలో ఉన్నారో (విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా) వారిని పట్టాదారులుగా రికార్డు చేయాల్సి ఉండగా, దానిపై రైతులు అప్పటి జిల్లా కలెక్టర్‌కి మొర పెట్టుకోవడం, వారు 1967-68లో సప్లమెంటరీ సేత్వార్ చేసి, దానిని 1967-68 ఫైజల్ పట్టిలో ఆమోదం చేసుకొని 1968-69 రికార్డుల నుండి 2006 వరకు పట్టాదార్లుగా నమోదు చేయడం, ఆక్ట్ 1/2007 ప్రకారం వాటిని ఒక గ్రామ పాలనాధికారి, ఖాస్రాను చూసి ప్రభుత్వ భూమిగా పరిగణించి 'లావుణి పట్టా' గా నమోదు చేయడమే గాకుండా నిషేధితపు జాబితాలో చేర్చడం, దానిపై ఎన్నోసార్లు మొర పెట్టుకున్నప్పటికీ, జిల్లా అధికార్లు రికార్డులను పరిశీలించి, సరిదిద్దక పోవడం, బాధితులు ఆన్‌లైన్‌లో అర్జీ పెట్టుకున్నా న్యాయం చేయకపోగా, ఇటీవల తయారు చేసిన నిషేదితపు జాబితాను, ఆరుట్ల గ్రామానికి సంబంధించి జిల్లా కలెక్టర్, పాత లిస్టునే రిజిస్ట్రేషన్ శాఖకు పంపడంతో, రెవెన్యూ అధికార్లు ఎంత శ్రద్ధతో జాబితాను తయారు చేశారో అర్థమవుతుంది. ఆరుట్ల గ్రామంలో 'సేత్వార్', 'ఖాస్రా' తర్వాత ప్రభుత్వ భూములు కొన్ని పట్టా భూములుగా

## ఏసీ వాడుతున్నా కరెంట్ బిల్లు తక్కువ రావాలా? అయితే ఇలా చేయండి!



వేసవిలో ఏసీ వాడినా కరెంటు బిల్లు తగ్గించుకోవడం సాధ్యమే. సరైన ఉష్ణోగ్రత (24-26°C) సెట్ చేయడం, ఫిల్టర్లు శుభ్రం చేయడం, కిటికీలు మూసి ఉంచడం, సీలింగ్ ఫ్యాన్ ఉపయోగించడం వంటివి పాటించాలి. ఇన్వర్టర్ ఏసీలు, 5-స్టార్ రేటింగ్ మోడల్స్ ఎంచుకోవడం ద్వారా గణనీయంగా విద్యుత్ ఆదా చేయవచ్చు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలా కుటుంబాలు ఏసీలపై ఆధారపడుతున్నాయి. అయితే ఏసీ వాడితే కరెంట్ బిల్లు భారీగా వస్తుందనే భయం చాలామందిలో ఉంది. కానీ కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే ఏసీ వాడుతూ కూడా విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఏసీ టెంపరేచర్‌ను 24--26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచడం ఉత్తమం. చాలామంది 18 లేదా 20 డిగ్రీల వరకు తగ్గిస్తారు. దీని వల్ల కంప్రెసర్ ఎక్కువ సమయం పనిచేసి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ప్రతి 1 డిగ్రీ తగ్గించినా బిల్లు 5--7 శాతం పెరిగే అవకాశం ఉంది. ఏసీ ఫిల్టర్లను నెలకు కనీసం ఒకసారి శుభ్రం చేయాలి. దుమ్ము పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గి యంత్రం ఎక్కువ శ్రమపడుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. అలాగే ఏసీ సర్వీసింగ్‌ను సీజన్ ప్రారంభానికి ముందే చేయించడం మంచిది. గదిలోని కిటికీలు, తలుపులు బాగా మూసి ఉండేలా చూసుకోవాలి. బయట నుంచి వేడి గాలి లోపలికి రాకుండా సీలింగ్ చేయడం వల్ల కూలింగ్ త్వరగా జరుగుతుంది. కర్టెన్లు లేదా బ్లైండ్లు ఉపయోగించడం ద్వారా సూర్యకిరణాల వేడిని తగ్గించవచ్చు ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్‌ను కూడా తక్కువ వేగంతో ఆన్‌లో ఉంచితే గాలి సమానంగా పాకి గది త్వరగా చల్లబడుతుంది. దీని వల్ల టెంపరేచర్‌ను ఎక్కువగా తగ్గించాల్సిన అవసరం ఉండదు. ఇన్వర్టర్ ఏసీలు సాధారణ ఏసీలతో పోలిస్తే 30--40 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసే వారు 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లను ఎంపిక చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన వినియోగ అలవాట్లు, సమయానికి నిర్వహణ ఉంటే ఏసీ వాడినా కరెంట్ బిల్లు నియంత్రణలో ఉంచుకోవచ్చు.

## డైమండ్ ఆభరణాలు కొంటున్నారా?.. BIS కొత్త రూల్ తెలియకపోతే మీ డబ్బు




## బూడిదలో పోసిన పన్నీరే!

మెరిసేదంతా బంగారం కాదు.. అలాగే మెరిసే ప్రతి రాయి వజ్రం కాదు. వజ్రాల పట్ల మోజు ఉన్నవారికి, పెళ్లిళ్ల సీజన్‌లో డైమండ్ జ్యువెలరీ కొనాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక భారీ ఊరటనిచ్చింది. బంగారానికి హాల్‌మార్కింగ్ ఉన్నట్లే, ఇప్పుడు వజ్రాలకు కూడా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) కఠినమైన నిబంధనలను అమలులోకి తెచ్చింది. నకిలీ వజ్రాల ఉచ్చులో పడి వినియోగదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోకుండా ఉండటమే ఈ కొత్త మార్పు ప్రధాన లక్ష్యం. అసలు ఈ కొత్త రూల్ ఏంటి? మీరు వజ్రం కొనేటప్పుడు ఏమని అడగాలి? పూర్తి వివరాలు మీకోసం.. మార్కెట్‌లోకి 'ల్యాబ్ గ్రోన్ డైమండ్స్' (ప్రయోగశాలలో తయారైన వజ్రాలు) వెల్లువలా వస్తున్నాయి. ఇవి చూడటానికి సహజ వజ్రాలలాగే ఉన్నా, ధరలో మాత్రం చాలా తక్కువ. వీటిని 'ఎకో డైమండ్స్', 'నేచర్స్ డైమండ్స్' వంటి ఆకర్షణీయమైన పేర్లతో అమ్మి వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు దీ×ూ ఇప్పుడు 'డైమండ్' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఇకపై వజ్రాల వ్యాపారులు వినియోగదారులకు అబద్ధాలు చెప్పడం సాధ్యం కాదు. వజ్రాల పరిశ్రమలో పారదర్శకతను పెంచే ఈ చారిత్రాత్మక నిర్ణయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

1. 'వజ్రం' అంటే సహజమైనదే ఉండాలి!

BIS కొత్త నిబంధన ప్రకారం, ఏదైనా జ్యువెలరీ షాపులో కేవలం వజ్రం(Diamond) అనే పదాన్ని ఉపయోగిస్తే.. అది భూమి లోపల లభించే 'సహజ వజ్రం' (Natural Diamond) అని మాత్రమే అర్థం. ఒకవేళ అది ల్యాబ్‌లో తయారైతే, దానిని తప్పనిసరిగా ల్యాబ్ గ్రోన్ డైమండ్ అని మాత్రమే పిలవాలి.

2. ఆకర్షణీయమైన పేర్లతో మోసం చెల్లదు!

గతంలో ల్యాబ్ వజ్రాలను ఎకో డైమండ్, ప్యూర్ డైమండ్ వంటి పేర్లతో అమ్మి వినియోగదారులను బురిడీ కొట్టించేవారు. ఇకపై ఇలాంటి షార్ట్-కట్ పేర్లు వాడటానికి వీల్లేదు. వినియోగదారుడు తాను దేనికి డబ్బు చెల్లిస్తున్నాడో (సహజమైనదా లేదా ల్యాబ్‌లో తయారైనదా) ఖచ్చితంగా తెలిసేలా విక్రయదారులు పారదర్శకంగా వ్యవహరించాలి.

3. వినియోగదారుల హక్కు -- నిపుణుల స్పందన

నేచురల్ డైమండ్ కౌన్సిల్ వీణ సుదర్శన్ జైన్ మాట్లాడుతూ, "తాము ఏమి కొనుగోలు చేస్తున్నామనే నిజం తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంది" అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల మార్కెట్‌లో నమ్మకం పెరుగుతుందని ఆనంద్ జ్యువెల్స్ వంటి ప్రముఖ వ్యాపారులు కూడా స్వాగతించారు. ల్యాబ్ వజ్రాల తయారీదారులు కూడా తమ ఉత్పత్తులను సరైన పేరుతో గుర్తించడం పరిశ్రమకు మంచిదని అభిప్రాయపడ్డారు.

మీరు వజ్రం కొనేటప్పుడు చేయాల్సినవి:

సర్టిఫికేట్ అడగండి: అది సహజ వజ్రమా లేదా ల్యాబ్ వజ్రమా అని స్పష్టంగా ఉన్న సర్టిఫికేట్ కోరండి.

## మీ జీతం, పొదుపు, ఎఫ్‌డీలు అన్నీ ఒకే చోట ఉంటే.. మీరు రిస్క్‌లో ఉన్నట్లే! నిపుణుల డెడ్లీ వార్నింగ్!




నెలవారీ జీతం, పిల్లల ఫీజులు, ఎమర్జెన్సీ ఫండ్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. ఇలా అన్నీ ఒకే బ్యాంకు ఖాతాలో ఉంటే మేనేజ్ చేయడం సులభం అని మీరు అనుకుంటున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే! బ్యాంకులు దివాలా తీయడం అరుదు కావచ్చు, కానీ సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలు మీ ఆర్థిక జీవితాన్ని క్షణాల్లో స్తంభింపజేయగలవు. అన్నింటికీ మించి, మన దేశంలో మీ డిపాజిట్లకు ప్రభుత్వం ఇచ్చే భీమా పరిమితి ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతారు. బ్యాంకింగ్ సౌలభ్యం కోసం మనం తీసుకుంటున్న రిస్క్ ఎంత? ఒకే బ్యాంకులో లక్షలాది రూపాయలు దాచుకోవడం సురక్షితమేనా? భారతీయ చట్టాల ప్రకారం మీ డిపాజిట్లకు కేవలం రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఉంటుంది. మరి అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్నవారు ఏం చేయాలి? సర్వర్ డౌన్ అయినప్పుడు మీ క్రెడిట్ స్కోరు దెబ్బతినకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మీ డబ్బు కరిగిపోకుండా ఉండటానికి ఖాతాలను ఎలా విభజించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. రూ. 5 లక్షల భీమా పరిమితి -- చేదు నిజం

భారతదేశంలో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (DICGC) నియమాల ప్రకారం, ఒక బ్యాంకు దివాలా తీస్తే మీ సేవింగ్స్, ఫీణ, RD అన్నీ కలిపి ప్రభుత్వం గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఇస్తుంది. మీరు ఆ బ్యాంకులో రూ. 30 లక్షలు దాచుకున్నా, చట్టబద్ధంగా మీకు దక్కేది కేవలం 5 లక్షలే! అందుకే మీ పొదుపును రెండు లేదా మూడు వేర్వేరు బ్యాంకుల్లో ఉంచడం వల్ల మీ భీమా రక్షణ ఆటోమేటిక్‌గా పెరుగుతుంది.

2. సర్వర్ డౌన్ -- మీ సిబిల్ (CIBIL)కు ముప్పు

బ్యాంకు మునిగిపోకపోయినా, తరచుగా వచ్చే సాంకేతిక సమస్యలు మీ జువీ× చెల్లింపులను అడ్డుకోవచ్చు. సరైన సమయంలో సర్వర్ పనిచేయక EMI బౌన్స్ అయితే, మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతింటుంది. ఈ ఉద్రిక్తతను నివారించడానికి ఎల్లప్పుడూ మరొక బ్యాంకులో 'ప్లాన్ బి' ఖాతా ఉండటం ఉత్తమం.

3. 'ప్లాన్ బి' బ్యాంకింగ్ అవసరం

ఒక బ్యాంకు సర్వర్ మొరాయించినప్పుడు లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, మరో బ్యాంకు ఖాతా మీ చేయి పట్టుకుంటుంది. మీ అత్యవసర నిధిని వేరే బ్యాంకులో ఉంచడం వల్ల అనవసరమైన ఖర్చులకు బ్రేక్ వేయడంతో పాటు భద్రత కూడా లభిస్తుంది.

ఖాతాలను ఇలా విభజించండి :

మొదటి ఖాతా: జీతం మరియు రోజువారీ లావాదేవీల (EMI, బిల్లులు) కోసం వాడండి.

రెండవ ఖాతా: అత్యవసర నిధి, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం కేటాయించండి.

వ్యాపార ఖాతా: మీరు ఏదైనా బిజినెస్ చేస్తుంటే, దానికి పూర్తిగా ప్రత్యేక కరెంట్ ఖాతాను మెయింటైన్ చేయండి.

ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. మీ ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం. డిపాజిట్ భీమా నియమాలను ఎప్పటికప్పుడు RBI వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోండి.

## వార్ ఎఫెక్ట్.. భారత్‌కు తప్పని ఇబ్బందులు! గిడ్డంగుల్లో మూలుగుతున్న బియ్యం



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు భారత బాస్మతి బియ్యం ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఢిల్లీ గిడ్డంగుల్లో 4 లక్షల టన్నుల బియ్యం నిలిచిపోగా, కొన్ని సముద్రం లో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోవడం తో బాస్మతి ధరలు 10 శాతం పడిపోయాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి. మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇరాక్, బెహ్రెయిన్, కువైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.

### ధరల్లో క్షీణత

ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5--10 శాతం పెరిగాయి. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5--6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంపై అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.

### గల్ఫ్ మార్కెట్ ప్రాధాన్యం

భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. ఇందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024--25లో భారత్ ఇరాన్‌కు సుమారు రూ.6,374 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

## కార్పొరేట్ కంపెనీల్లో ప్రమోషన్లు ఎవరికి ఎక్కువ? ఆడవారికా? మగవారికా? సంచలన నిజాలు



భారత కంపెనీల్లో ఉన్నత నాయకత్వ స్థానాలకు చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం భిన్నంగా ఉంటోంది. మహిళలు తరచుగా ఎక్కువ కెరీర్ మార్పులు చేస్తూ, సహాయక పాత్రలకే పరిమితమవుతున్నారు. దీనికి కారణం ప్రతిభ కొరత కాదు, సంస్థల నిర్మాణపరమైన విధానాల్లోని లోపాలు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేలా కంపెనీలు తమ ప్రమోషన్ విధానాలను, పాత్రల కేటాయింపులను పునఃపరిశీలించాలి. ఇండియాలోని కంపెనీలు సమాన అవకాశాల గురించి ఎన్నో సంవత్సరాలుగా మాట్లాడుతున్నాయి. అయితే ఉన్నత నాయకత్వ స్థాయికి చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం ఇంకా భిన్నంగా ఉంటోందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. సమస్య ఆశయంలో లేదని, సంస్థల నిర్మాణాత్మక విధానాల్లోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. 'జెండర్ అండ్ లీడర్‌షిప్ ఎట్ ఇండియా ఇంక్' పేరుతో నిర్వహించిన ఈ అధ్యయనంలో పురుషులు, మహిళలు రెండూ కెరీర్ వృద్ధి, ఉద్దేశ్యపూర్వక పని, బలమైన నాయకత్వ సంస్కృతిని సమానంగా కోరుకుంటున్నట్లు తేలింది. అయితే 50 ఏళ్ల వయస్సుకు చేరుకునే సమయానికి దాదాపు 49 శాతం మంది పురుషులు ఒకే సంస్థలో సీనియర్ నాయకత్వ స్థానాలకు ఎదగగా, మహిళల్లో ఆ సంఖ్య కేవలం 20 శాతం మాత్రమే. అంటే మహిళలు నాయకత్వ స్థాయికి చేరడానికి తరచుగా కంపెనీలు మార్చాల్సి వస్తోంది.

**మహిళలకు ఎక్కువ కెరీర్ మార్పులు**

సగటున మహిళలు 4.13 కెరీర్ మార్పులు చేస్తుండగా, పురుషులు 3.17 మార్పులు మాత్రమే చేస్తున్నారు. సంస్థలలో స్పష్టమైన ప్రమోషన్ మార్గాలు లేకపోవడం వల్ల మహిళలు సహాయక మేనేజర్లు, మంచి పని సంస్కృతి లేదా కొత్త అవకాశాల కోసం ఇతర కంపెనీలను ఆశ్రయించాల్సి వస్తోంది. మహిళా నాయకులలో సగం మంది మానవ వనరులు (HR), కమ్యూనికేషన్లు వంటి సహాయక పాత్రల్లో ప్రారంభం అవుతున్నారు. అయితే పురుషులు ఎక్కువగా ఆదాయాన్ని నేరుగా ప్రభావితం చేసే 'కోర్ బిజినెస్' పాత్రల్లో ఉంటున్నారు. ఈ కోర్ పాత్రలే సాధారణంగా సీనియర్ నాయకత్వానికి సోపానాలు. 35 ఏళ్లలోపు వయసున్న నాయకుల్లో 38 శాతం మహిళలు సహాయక పాత్రల్లో ఉండగా, పురుషుల్లో అది 22 శాతం మాత్రమే. లాభనష్టాల (ూడూ) బాధ్యత నిర్వహణలో 91 శాతం పురుషులకు అనుభవం ఉండగా, మహిళల్లో అది 68 శాతం మాత్రమే. అమ్మకాల అనుభవం విషయంలో అంతరం ఇంకా ఎక్కువ 90 శాతం పురుషులు, 45 శాతం మహిళలు మాత్రమే ఈ అనుభవాన్ని పొందారు. ఈ అనుభవాలు ఉన్నత పదవులకు కీలకంగా పరిగణించబడతాయి. 84 శాతం పురుషులు నాయకత్వ నిర్ణయాలు నిష్పాక్షికంగా ఉంటాయని నమ్ముతుండగా, మహిళల్లో 65 శాతం మాత్రమే అలా భావిస్తున్నారు. వ్యవస్థ న్యాయంగా లేదనే భావన ఉన్నప్పుడు, అధిక బాధ్యత లేదా రిస్క్ తీసుకునే పాత్రలను చేపట్టడంలో మహిళలు వెనుకడుగు వేయవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య ప్రతిభ కొరతలో లేదు. అది వ్యవస్థల రూపకల్పనలో ఉంది. కంపెనీలు అధిక ప్రభావశీల పాత్రలను ఎలా కేటాయిస్తున్నాయి? ప్రమోషన్లు ఎలా నిర్ణయిస్తున్నాయి? కెరీర్ మార్గాలు ఎంత పారదర్శకంగా ఉన్నాయి? అనే అంశాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ భారతదేశంలోని మహిళలకు ఆశయం ఇప్పటికే ఉంది. ఇప్పుడు అవసరమైంది. ఆ ఆశయాన్ని సాకారం చేసుకునే సమాన అవకాశాల వేదిక.



## హెయిర్ కట్ వివాదంలో రూ.2 కోట్ల పరిహారం..! సుప్రీం కోర్టు సంచలన తీర్పు

బ్యాడ్ హెయిర్‌కట్‌కు కోటి రూపాయల పరిహారం కోరిన మహిళ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వినియోగదారుల కమిషన్ రూ.2 కోట్లు విధించినా, సుప్రీంకోర్టు దానిని రూ.25 లక్షలకు తగ్గించింది. భావోద్వేగాల ఆధారంగా కాకుండా, పక్కా ఆధారాలు, ×ు=లు వంటివి సమర్పించకపోతే భారీ పరిహారం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మనమందరం అప్పుడప్పుడు సెలూన్లకు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంటాం. కానీ హెయిర్ కట్ సరిగా రాకపోతే కోపం రావడం సహజం. అయితే అదే కారణంగా కోట్ల రూపాయల పరిహారం డిమాండ్ చేయవచ్చా? ఈ ప్రశ్నకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ఘటన 2018 ఏప్రిల్‌లో జరిగింది. ××వీ కలకత్తా నుండి మేనేజ్‌మెంట్ డిగ్రీ పొందిన ఒక మహిళ ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లోని బ్యూటీ సెలూన్‌కు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంది. అయితే సెలూన్ సిబ్బంది తన జుట్టును చాలా చిన్నగా కత్తిరించారని ఆమె ఆరోపించింది. కార్పొరేట్ మేనేజర్‌గా, అలాగే మోడలింగ్ అసైన్‌మెంట్‌లలో పాల్గొంటున్న తనకు ఈ హెయిర్ కట్ వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదని పేర్కొంది. దీనివల్ల జూన్ 2018లో ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వచ్చిందని ఆమె వాదించింది. జూలై 2018లో ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. 2021 సెప్టెంబర్‌లో కమిషన్ సెలూన్ సేవలో లోపం ఉందని తేల్చి రూ.2 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. హోటల్ యాజమాన్యం దీనిపై అప్పీల్ చేయగా కేసు మళ్లీ కమిషన్‌కు వెళ్లింది. ఈసారి మహిళ తన క్లెయిమ్‌ను రూ.5.2 కోట్లకు పెంచింది. కమిషన్ మళ్లీ రూ.2 కోట్లు 9 శాతం వడ్డీతో ఇవ్వాలని తీర్పునిచ్చింది. అయితే 2026 ఫిబ్రవరి 6న సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువరించింది. కోర్టు పరిహారం మొత్తాన్ని రూ.2 కోట్ల నుండి రూ.25 లక్షలకు తగ్గించింది. కోట్ల రూపాయల నష్టాన్ని నిరూపించడానికి సరైన ఆధారాలు అవసరమని స్పష్టం చేసింది. ఆ మహిళ సమర్పించిన పత్రాలు కేవలం ఫోటోకాపీలు మాత్రమేనని, ఆదాయపు పన్ను రిటర్నులు (ITR\T) లేదా వాస్తవ ఆదాయ తగ్గుదలను చూపించే పక్కా ఆధారాలు సమర్పించలేదని కోర్టు గమనించింది. మోడలింగ్ అవకాశాలు కోల్పోయినట్టు చెప్పిన కంపెనీల ప్రతినిధులను కూడా సాక్ష్యంగా పిలవలేదని వెల్లడైంది. భావోద్వేగం, ఊహాగానాలు లేదా సెంటిమెంట్ ఆధారంగా కోట్ల రూపాయల పరిహారం ఇవ్వలేం. బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు తప్పనిసరి అని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు వినియోగదారుల హక్కుల కేసుల్లో ఒక ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచింది.

## గచ్చిబౌలిలో హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు...



హైదరాబాద్//**మార్చి 06 (ఆకాంక్ష)** :నగరంలోని గచ్చిబౌలిలో ప్రమాదం చోటు చేసుకుంది. హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ప్రాంగణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కేంద్రం ప్రభుత్వం కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్...

### గ్రేడింగ్ పాయింట్లు తగ్గితే పూర్తిగా లైసెన్స్ క్యాన్సిల్...




హైదరాబాద్//**మార్చి 06 (ఆకాంక్ష)** :కేంద్ర ప్రభుత్వం త్వరలో కొత్త రూల్ తీసుకురాబోతుంది. ఇక నుంచి డ్రైలింగ్ లైసెన్స్ నిబంధనలను వికీనతరం చేయనుంది.. ఎశురైనా ట్రాపిక్ ఉల్లంఘనలకు ఎక్కువగా పాల్బడితే పూర్తిగా డ్రైబింగ్ లైసెన్స్ రద్దు చేయనుంది. త్వరలో కొత్త విధానాన్ని అదుల్లోకి తీసరు రానున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గర్నరీ ప్రకటించారు. వాహనదారులకు కేంద్ర ప్రభత్వం త్వరలో బిగ్ షాకివ్వనుంది. త్వరలోనే కొత్త డ్రైబింగ్ లైసెన్స్ నిబంధనలను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుడు కఠిన నిబంధనలను అదులు చేసేందుకు రంగం సిద్ధశుకుతోంది.ఇకనుంచి ట్రాఫిక్ నిబంధనలకు పాల్పదేవారికి గ్రేడింగ్ పాయింట్ల బిధానం అమలు చేయనుంది. అంటే మీరు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినప్పుడల్లా పోయింట్లను తగ్గించేస్తూ ఉంటారు. బీదరికి అన్నీ పాయింట్లు తగ్గిపోయిన తర్వాత మీ డ్రైబింగ్ లైసెన్స్ ఆదు నెలల పాటు నిషేధించడం లేదా పూర్తిగా రద్దు చేయడం లాంటిబి చేస్తారు. సీఐఐ క్లాస్కేన్ సమావేశంలో కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గద్నరీ ఈ గ్రేడింగ్ పాయింట్ల టశీశీ గురించి వివరాలు వెల్లడించారు.ఇందులో భాగంగా డ్రైలింగ్ లైసెన్సు గ్రేడ్ పాయింట్ల విధానాన్ని అటులు చేయనుంది. ఈ విధానం ఎలా పనిచేస్తుందంటే.. ప్రతీ డ్రైవింగ్ లైసెన్స్ పాయింట్లు వేటాయిస్తారు. మీరు ఏదైనా ట్రాఫిక్ ఉల్లంఘనడు సాల్బడినప్పుడల్లా పాయింట్లు తగ్గుతూ శుస్తాయి. ఇలా ట్రాఫిక్ ఉల్లంఘగులు ఎరువై పాయింట్లు అన్నీ కోల్పోయినప్పుడు అధికారులు బివరికి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తారు. ఈ బిధానాన్ని త్వంలోనే అదుల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నల్లు నితిన్ గద్నరి వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు వయం. గౌంతం ఉందటం లేదని, అందుటల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయిని పేర్కొన్నారు.గ్రేడ్ పాయింట్లు అన్నీ కోల్పోయిన తర్వాత ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ పై నిషేధం విధిస్తారు. అలాగే పూర్తిగా రద్దు చేసే అథరాశం కూడా ఉంటుంది.. ఇక దేశంలో ప్రతీ ఏడాది 1.8 లక్షల కుంది రోడ్డు ప్రభూణాల్లో మరణిస్తున్నారని, భారతదేశంలో ఎద్కుట శురణాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల ప్రాణాలను రాపాడటం ప్రభుత్వ బిధి అని, అందుకే నివారణకు అనేక చర్యలు తీసుకుంటాకున్నారు.

## ఇల్లెందులో మహిళ వేధింపుల కేసులో దోషికి 18 నెలల జైలు శిక్ష...

ఇల్లెందు//**మార్చి 06 (ఆకాంక్ష)** :మహిళను వేధించిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి న్యాయస్థానం 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ ఇల్లెందు పట్టణంలోని 24 ఏరియాకు చెందిన ఏర్పుల కృష్ణ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళను అతడు కొంతకాలంగా తరచూ వేధింపులకు గురిచేస్తూ ఉండేవాడు. ఈ వేధింపులు ఎక్కువ కావడంతో బాధిత మహిళ ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.దీంతో అప్పటి సీఐ వేణు చందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం కేసుకు సంబంధించిన ఆధారాలు సేకరించి కోర్టుకు నివేదిక సమర్పించారు. కోర్టులో జరిగిన విచారణలో నిందితుడు ఏర్పుల కృష్ణ చేసిన నేరం రుజువుకావడంతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు, ఇల్లెందు న్యాయమూర్తి డి. చంద్రిక రెడ్డి తీర్పు వెలువరించారు.నిందితుడు దోషిగా తేలడంతో కోర్టు అతనికి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ, అదనంగా రూ.5 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగు అనిల్ కుమార్ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు.కేసు దర్యాప్తు మరియు విచారణలో సిడిఓ సురేశ్, రాఘవయ్య, హెడ్ కానిస్టేబుల్ అనంత రాములు సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి....

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్...




ఖమ్మం//**మార్చి 06 (ఆకాంక్ష)** :పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, అలాగే మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బుర్ర మనోజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఏఐఎస్ఎఫ్ పాలేరు నియోజకవర్గ సమితి నాయకుల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బుర్ర మనోజ్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలు రూ.8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ చదువు పూర్తిచేసిన విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపేస్తున్నాయని, దీంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు.అదేవిధంగా కొత్తగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల స్థానిక విద్యార్థులు ఖమ్మం లేదా కూసుమంచి ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పేద విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూర నవీన్, జంగాల వాసు, బొంపెల్లి ఉదయ్, మహేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దాడిలో మాజీ సర్పంచ్ భర్తకు తీవ్ర గాయాలు....



నారాయణపేట//**మార్చి 06 (ఆకాంక్ష)** : అధికారం ఉందన్న అహంకారంతో కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం తిప్రాస్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కుటుంబంపై దాడి చేసి తీవ్ర గాయాలకు గురిచేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుమంగళ భర్త నారాయణపై గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ స్థలం విషయంలో జరిగిన వివాదం ఈ ఘర్షణకు కారణమైందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులతో ప్రస్తుత సర్పంచ్ అనుచరులు గొడవకు దిగినట్లు తెలిసింది.వివాదం మరింత తీవ్రరూపం దాల్చడంతో నారాయణపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో నారాయణ తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నామని భావించి కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.దాడికి పాల్పడ్డ వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పోలీసులను డిమాండ్ చేశారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తంగా ఉన్నట్లు సమాచారం.

# మధ్యప్రదేశ్ సెహోర్ జిల్లాలో దారుణం...

### పరీక్షకు వెళ్తున్న అక్కా తమ్ముడిని హతమార్చిన బాబాయి, అతడి కుమారుడు...



మధ్యప్రదేశ్//**మార్చి 06 (ఆకాంక్ష)** :మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సెహోర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పరీక్ష రాయడానికి బయలుదేరిన అక్కా తమ్ముడిని వారి సొంత బాబాయి మరియు అతని కుమారుడు దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన సెహోర్ జిల్లా ధర్మపురి గ్రామంలో శుక్రవారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులను శీతల్ (20), కుల్దీప్ (19)గా గుర్తించారు. వీరిద్దరూ తమ పరీక్ష రాయడానికి హాల్ టిక్కెట్లు తీసుకుని ఉదయం ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి బయలుదేరారు. అయితే గ్రామం సమీపంలోని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా అప్పటికే అక్కడ కాపు కాసి ఉన్న వారి తండ్రి సోదరుడు హరి సింగ్ మరియు అతడి కుమారుడు వారిపై దాడికి దిగారు. రోడ్డుపై అక్కా తమ్ముళ్లను అడ్డగించి పెద్ద కర్రలతో తలలపై, ఇతర శరీర భాగాలపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తలకు తీవ్రంగా గాయాలు కావడంతో భారీగా రక్తస్రావం జరిగి అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. స్థానికులు గమనించి సహాయం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ, కొద్దిసేపటికే ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ దారుణ ఘటన మృతుల ఇంటి సమీపంలోనే జరిగింది. ఇంటి నుంచి బయలుదేరిన కొద్ది నిమిషాలకే అక్కా తమ్ముళ్లు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. హత్య అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న సిద్ధిక్ గంజ్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇదిలా ఉండగా తమ పిల్లల హత్యపై మృతుల తండ్రి జగదీష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి వివాదాల నేపథ్యంలోనే తన సోదరుడు మరియు అతని కుమారుడు ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. తమ కుటుంబాల మధ్య చాలా కాలంగా ఆస్తి వివాదం కొనసాగుతోందని తెలిపారు. కావాలనే కుట్ర పన్ని తన పిల్లలను హత్య చేశారని పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ హత్య ఘటనతో మృతుల బంధువులు మరియు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉండటంతో పోలీసులు గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ దీపక్ శుక్లా స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ శాంతి భద్రతల కోసం చర్యలు చేపట్టారు.పారిపోయిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని పోలీసు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనతో ధర్మపురి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పరీక్ష రాయడానికి వెళ్తూ అక్కా తమ్ముళ్ల ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

## ఖాతాదారులకు గుడ్ న్యూస్- 7లక్షల ఖాతాల్లో నిలిచిన నిధులు విడుదల- ఇక 3 రోజుల్లోనే క్లెయిమ్ సెటిల్మెంట్!

### 7 లక్షలకు పైగా ఇన్‌ఆపరేటివ్ పీఎఫ్ ఖాతాల సొమ్ము వాపస్- రూ.1,000 లోపు బ్యాలెన్స్ ఉన్నవారికి త్వరలో చెల్లింపులు!




పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ ఓ)లో నిలిచిపోయిన రూ.3.52 కోట్ల నిధులను త్వరలోనే ఆయా ఖాతాదారులు లేదా వారి వారసులకు తిరిగి చెల్లించనున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ వర్గాలు సోమవారం వెల్లడించాయి. సుమారు 7.11 లక్షల ఇన్ ఆపరేటివ్ (నిష్క్రియాత్మకంగా ఉన్న) ఖాతాల్లోని నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపాయి. ముఖ్యంగా రూ.1000 లోపు బ్యాలెన్స్ ఉన్న వాటిని త్వరలోనే సెటిల్ చేయాలని కార్మిక మంత్రిత్వ శాఖ సమీక్షా సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నాయి.

ఇన్‌ఆపరేటివ్ ఖాతాలు అంటే ఏమిటి

వరుసగా 36నెలలపాటు ఉద్యోగి లేదా యజమాని నుంచి ఎలాంటి కంట్రిబ్యూషన్ జమ కానీ పీఎఫ్ ఖాతాలను 'ఇన్ ఆపరేటివ్ ఖాతా'లుగా పరిగణిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖ వర్గాల ప్రకారం, ప్రస్తుతం మొత్తం 31.86 లక్షల ఇన్ ఆపరేటివ్ ఖాతాల్లో రూ.10,903 కోట్లు మూలుగుతున్నాయి. అందులో రూ.1000 కన్నా తక్కువ బ్యాలెన్స్ ఉన్న 7.11 లక్షల ఖాతాల్లో రూ.3.52 కోట్లు ఉన్నాయి.ఈ సొమ్ము ఆధార్ తో అనుసంధానమైన ఉన్న పీఎఫ్ ఖాతాదారుల బ్యాంక్ అకౌంట్లలోకి నేరుగా జమ చేస్తారు. ఒకవేళ ఖాతాదారుడు మరణిస్తే, ఆ మొత్తాన్ని నామినీకి లేదా చట్టబద్ధమైన వారసుడికి అందజేస్తారు.

ఈపీఎఫ్ఓ 3.0

పీఎఫ్ ఖాతాలను ప్రక్షాళన చేసే క్రమంలో భాగంగా, కార్మిక మంత్రిత్వ శాఖ ఈపీఎఫ్ ఓ 3.0 అనే డిజిటల్ ట్రాన్స్ ఫార్మేటివ్ ప్రాజెక్టుపై పనిచేస్తోంది. దీని ద్వారా కోర్ బ్యాంకింగ్ సిస్టమ్ ను తీసుకొచ్చి, ఖాతాదారులకు, సంస్థలకు బ్యాంకింగ్ తరహా సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీని వల్ల రిస్క్ మేనేజ్ మెంట్ క్లియరెన్స్ ఉన్న క్లెయిమ్ లు ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా 'ఆటో మోడ్ 'లో ప్రాసెస్ అవుతాయి. ఫలితంగా ఇప్పటి వరకు 20 రోజులు పడుతున్న క్లెయిమ్ సెటిల్ మెంట్ సమయం, ఏకంగా 3 రోజులలోపునకు తగ్గిపోతుంది. మరీ ముఖ్యంగా పీఎఫ్ ఖాతాదారులు ఒకే వేదిక నుంచి తమ సామాజిక భద్రతా ఖాతాలను (సోషల్ సెక్యూరిటీ అకౌంట్స్ ) నిర్వహించుకోవడానికి వీలవుతుంది. పేపర్ వర్క్ కూడా తగ్గుతుంది. ప్రస్తుతం పీఎఫ్ ఖాతాదారుల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడానికి ఈపీఎఫ్ ఓ క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోంది. అయలా కొత్త ఫీచర్ల పనితీరును పర్యవేక్షిస్తోంది. లిచిపోయిన అన్ని ఖాతాలను దశలవారీగా సెటిల్ చేసి, అర్హులైన లబ్ధిదారులకు వారి సొమ్ము అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

త్వరలో కొత్త యాప్

ఈపీఎఫ్ ఓ తమ ఖాతాదారుల కోసం త్వరలో కొత్త యాప్ తెచ్చేందుకు సిద్ధమైంది. దీని వల్ల అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా, క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి రానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ ఖాతాదారులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.

ఫీచర్స్ అదుర్స్

కొత్త యాప్‌లో ఖాతాదారులు తమ అకౌంట్‌లో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో చూడవచ్చు. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా మరింత సులభతరం అవుతాయి. పాత పద్ధతిలోలాగా క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి. ఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో చూడడానికి ఈపీఎఫ్ఓ సుమారు 100 డమ్మీ ఖాతాలతో ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.

## నెలసరి ఆలస్యమవుతోందా - ఇవి చెక్ చేసుకోవాలంటున్న నిపుణులు!

### రుతు క్రమంలో ఇబ్బందులకు మానసిక ఒత్తిడితోపాటు అధిక వ్యాయామమూ కారణం కావొచ్చట!



నెలసరి కొన్నిసార్లు ముందుగా లేదంటే ఆలస్యంగా రావడం మామూలే! అయితే, కొంతమందిలో ప్రతిసారీ ఇలాగే జరుగుతుంటుంది. హార్మోన్ల అసమతుల్యతే దీనికి కారణమనుకుంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. జీవనశైలి మార్పులు, పలు ఆరోగ్య సమస్యలూ ఇందుకు కారణం కావచ్చని చెబుతున్నారు. అందుకే ప్రతి నెలా పిరియడ్స్ ముందుగా లేదంటే ఆలస్యంగా వస్తున్నట్లు గమనిస్తే, ఎవరికి వారే స్వయంగా కొన్ని ప్రశ్నలు వేసుకోవాలని పేర్కొంటున్నారు. తద్వారా అసలు సమస్యేంటో గుర్తించి, మొదట్లోనే డాక్టర్‌ని సంప్రదించి చికిత్స తీసుకోవచ్చని సూచిస్తున్నారు. మరి, మిమ్మల్ని మీరు అడగాల్సిన ప్రశ్నలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒత్తిడికి గురవుతున్నారా :

ప్రస్తుతం చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి గురవడం, ఆందోళన చెందడం చాలామందిలో కనిపిస్తుంది. అయితే, ఇలా ఒత్తిడికి గురైన ప్రతిసారీ శరీరంలో కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది ఇతర హార్మోన్ల స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో నెలసరిని క్రమబద్ధీకరించే ల్యుటినైజింగ్, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి హార్మోన్ల స్థాయులు అదుపు తప్పుతాయని పేర్కొంటున్నారు. దీని ప్రభావం నెలసరిపై పడి..

## సిద్దిపేట జిల్లా నాచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వివాదం

### కేసులు ఎత్తివేయాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్...



సిద్దిపేట//**మార్చి 06 (ఆకాంక్ష)** :సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో తలెత్తిన వివాదం నేపథ్యంలో అంబేద్కర్ సంఘం,బహుజ ఫ్రంట్, ఎమ్మార్పీఎస్ తదితర సంఘాల నాయకులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కోసం ఏర్పాటు చేసిన గద్దె స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సంఘం నాయకులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో తలెత్తిన వివాదం కేసుల వరకు వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని కొంతమంది ఓర్వలేక అధికారులను ప్రేరేపించడంతో ఆర్అండ్‌బీ అధికారులు రాత్రికి రాత్రే గద్దెను కూల్చివేయడం సిగ్గుచేటని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో శాంతియుత వాతావరణం కల్పించడం పోలీసులూ, ఆర్అండ్‌బీ అధికారుల బాధ్యత అని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ కోసం నిధులు కూడా మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు విస్తరణ పనులు పక్కకు పెట్టినట్లు ఆరోపించారు. దీంతో ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టాలు కూడా సంభవించిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామస్తులందరి ఆమోదంతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేలా ముందుకు రావాలని ఆయన గ్రామ కోరారు. విగ్రహం ఏర్పాటుకు తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ల్యాతొల్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడూరులో విజయవంతమైన

# 99 రోజుల ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం తాడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని తాడూరు గ్రామ సర్పంచ్ మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణను లక్ష్యంగా చేసుకుని 99 రోజుల ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఒకే చోట వివిధ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో జనరల్ మెడిసిన్, స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, దంత వైద్యులు, కంటి వైద్యులు మరియు ఎముకల వైద్య నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. తాడూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొత్తం 181 మంది ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని అవసరమైన ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా మాత, శిశు, కిషోరుల మరియు వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 35



మంది గర్భిణీలకు స్త్రీ వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అదేవిధంగా గర్భాశయముఖ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే లక్ష్యంతో ఐదు మంది మహిళల నుంచి పాప్ స్మియర్ నమూనాలు సేకరించారు. మొత్తం 103 మందికి రక్త నమూనాలను సేకరించి నాగర్ కర్నూల్ జిల్లాలోని తెలంగాణ దయాగ్నోస్టిక్ హబ్‌కు పరీక్షల కోసం పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రఫిక్, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్పెషలిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ శృతి, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ మహేష్ సాగర్, డాక్టర్ నరేన్, డాక్టర్ సత్యలక్ష్మి శిబిరంలో వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జ్యోతి, రజిత, ఉప సర్పంచ్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది మమత, రజిని, అవంతి, పద్మ, సుమిత్రతో పాటు వివిధ ఆరోగ్య ఉప కేంద్రాల మహిళా ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇటువంటి ఆరోగ్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## నర్సాపూర్‌లో ఆశ్రయి విద్యార్థి శాఖల ఘన ప్రారంభం...




మెదక్//**మార్చి 06 (ఆకాంక్ష)** : మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో శుక్రవారం ఆశ్రయి విద్యార్థి శాఖల సంస్థాపన వేడుక ఘనంగా నిర్వహించారు.ఆశ్రయి సంస్థ అధ్యక్షుడు బిల్ మెక్వాడే ఆధ్వర్యంలో బీవీఆర్ఐటీ నర్సాపూర్, బీవీఆర్ఐటీ హైదరాబాద్, ఎస్వీఎస్ భీమవరం కళాశాలల విద్యార్థి శాఖలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేసి సంస్థ లక్ష్యాలు, విలువలను పాటిస్తూ విద్యార్థి సమాజానికి సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఆశ్రయి సంస్థ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హెచ్‌బీఏసీ రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, సరైన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రయి సంస్థ కార్యదర్శి ఆదిత్య విస్సం, బీవీఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబేతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# మురికి కాలువలతో దుర్వాసన...

### ఆరోగ్య సమస్యలపై స్థానికుల భయం...

### వెల్దుర్తి 15వ వార్డులో మురికి కాలువల సమస్య తీవ్రం...

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం....



వెల్దుర్తి//**మార్చి 06 (ఆకాంక్ష)** :కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో 15వ వార్డులో మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు చాలా రోజులుగా శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, వార్డులో మురికి కాలువలు తీయడానికి పంచాయతీ సిబ్బంది రావడం లేదని తెలిపారు. ఇంటి పన్నులు, ఇతర చార్జీలు వసూలు చేయడానికి మాత్రం అధికారులు తరచూ వస్తున్నారని, కానీ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. పంచాయతీ బోర్డు వద్దకు వెళ్లి ఈవో లక్ష్మీ నాథ్ ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి, దుర్వాసన వ్యాపించి ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయాలని, వార్డులోని సమస్యలను పరిష్కరించాలని 15వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## ఓదెలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం...



ఓదెల//**మార్చి 06 (ఆకాంక్ష)** :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువతకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో "మాదకద్రవ్యాల రహిత తెలంగాణ" లక్ష్యంగా పోలీసులు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా యువతను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా తీర్చిదిద్దడం ద్వారా సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే వారి భవిష్యత్తు, కుటుంబ జీవితం మరియు ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. చిన్న తప్పిదం జీవితాంతం పశ్చాత్తాపానికి దారితీస్తుందని తెలిపారు.డ్రగ్స్ వాడకం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవడం, ఆరోగ్య సమస్యలు ఎదురవడం, కుటుంబాల్లో కలహాలు ఏర్పడడం వంటి అనేక అనర్థాలు సంభవిస్తాయని ఆయన వివరించారు. అందువల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.అనంతరం "డ్రగ్స్‌కు స్వస్తి చెప్పండి జీవితానికి స్వాగతం పలకండి" అనే నినాదంతో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1908, ఈగిల్ (జూా+టాజు) టీజీ కంట్రోల్ రూమ్ 8712671111, హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్ (ఎచ్‌జుఔ) 8712661601 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా

# స్వయం పరిపాలన దినోత్సవం...




జడ్చర్ల//**మార్చి 06 (ఆకాంక్ష)** : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, బాధ్యతలు మరియు పరిపాలన విధానాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు అధికారుల పాత్రలను పోషిస్తూ పాఠశాల నిర్వహణను స్వయంగా చేపట్టారు. విద్యార్థిని డి. శాంతి ప్రసన్న కలెక్టర్‌గా, బి. లక్ష్మణ్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)గా, బి. జెస్సి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)గా, జె. మౌనిక ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించారు. మొత్తం 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతులను నిర్వహించారు.విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో నిర్వర్తించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల పరిపాలన ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నరసింహులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిమళ, కృష్ణమ్మ, లలిత, ప్రియాంక, శివప్రసాద్, పాషా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

## మహిళలను వేధించిన ఇద్దరు ఆకతాయిలు అరెస్ట్...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష)** :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మహిళలను తరచూ వేధిస్తున్న ఇద్దరు ఆకతాయిలను షీ టీం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై షీ టీం ఎస్సై రజిత శుక్రవారం వివరాలు వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పరిసరాల్లో కొంతకాలంగా ఇద్దరు యువకులు మహిళలను వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పలువురు మహిళలు రహస్యంగా షీ టీం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదుల మేరకు షీ టీం ఎస్సై రజిత, ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మఫ్టీలో నిఘా ఏర్పాటు చేశారు.నిఘా సమయంలో మహిళలను వేధిస్తున్న ఇద్దరు ఆకతాయిలను గుర్తించిన పోలీసులు వారిని బస్టాండ్ వద్దే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై రజిత తెలిపారు.మహిళల భద్రతే ప్రధాన ధ్యేయంగా షీ టీం పోలీసులు 24 గంటలు పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలను ఎవరైనా వేధించినట్లయితే వెంటనే షీ టీం సహాయాన్ని కోరాలని సూచించారు. మహిళలు ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 87126 57676 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. మహిళల భద్రత కోసం తమ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు.

## ఎన్‌టిపిసి తెలంగాణలో ఘనంగా

# 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు...




గోదావరిఖని//**మార్చి 06 (ఆకాంక్ష)** :పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఎన్‌టిపిసి తెలంగాణలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం భద్రతా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన కార్యాలయ వాతావరణాన్ని నెలకొల్పడంపై సంస్థ తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించింది.ఎన్‌టిపిసి తెలంగాణలోని సురక్ష కేంద్రం వద్ద ప్రారంభమైన ఈ భద్రతా ర్యాలీ సర్వీస్ భవనం వరకు సాగింది. ర్యాలీలో సంస్థకు చెందిన ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు కలిపి 500 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాల్గొన్న వారు భద్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ, సురక్షితమైన పని విధానాల ప్రాముఖ్యతను తెలియజేసే బ్యానర్లను ప్రదర్శించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ ర్యాలీ ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ర్యాలీ అనంతరం సర్వీస్ భవనంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన అధికారులు భద్రతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమం ప్రారంభంలో ఏజీఎం భద్రతా విభాగం తరఫున స్వాగత ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా ఏజెన్సీ కార్మికుడు సారయ్య ఎన్‌టిపిసి లో ప్రవర్తనా భద్రతపై తెలుగు పాటను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనకు అక్కడున్న అధికారులు, ఉద్యోగుల నుండి మంచి ప్రశంసలు లభించాయి.కార్యక్రమంలో భాగంగా భద్రతా ప్రతిజ్ఞను మూడు భాషల్లో నిర్వహించారు. తెలుగులో ఏజీఎం సి అండ్ ఐ సాయి కిషోర్ ప్రతిజ్ఞను చేయించగా, హిందీలో జీఎం ప్రాజెక్ట్ బినోయ్ జోస్, ఇంగ్లీష్‌లో జీఎం మెయింటెనెన్స్ అవిజిత్ దత్తా ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు అందరూ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రతిజ్ఞ చేశారు.సమావేశాన్ని ఉద్దేశించి జీఎం ఓ అండ్ ఎం ముకుల్ రాయ్ మాట్లాడుతూ భద్రత అనేది ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాంట్‌లో జరిగే ప్రతి కార్యకలాపంలో భద్రతకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను సరిగ్గా వినియోగించడం, వర్క్ పర్మిట్ వ్యవస్థలను ఖచ్చితంగా అమలు చేయడం అత్యంత అవసరమని అన్నారు.ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ప్రవర్తనా భద్రత, ప్రమాదాల గుర్తింపు, అసురక్షిత పరిస్థితులను ముందుగానే గుర్తించి నివేదించడం వంటి అంశాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. "జీరో హార్మ్" లక్ష్యాన్ని సాధించడంలో ఎన్‌టిపిసి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ప్రతి ఉద్యోగి భద్రత పట్ల అంకితభావంతో పనిచేస్తేనే సంస్థలో సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని,అందరూ భద్రతను జీవితంలో ఒక భాగంగా తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంస్థకు చెందిన జీఎంలు, హెచ్‌ఓడీలు, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం నాటికి అంగన్వాడీ సిబ్బందికి

# వేతనాల పెంపు ప్రకటించాలి...

### రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె లలిత డిమాండ్...




వెల్దుర్తి//**మార్చి 06 (ఆకాంక్ష)** :రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లకు వేతనాలను పెంచుతూ ఈ నెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రభుత్వం ప్రకటన చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు వెల్దుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ విషయాన్ని తెలిపారు.ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు, పిల్లల స్కూల్ ఫీజులు మరియు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలు సరిపోక అంగన్వాడీ సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు.గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ వ్యవస్థలో పనిచేస్తున్నప్పటికీ ఈఎస్ఐ, పెన్షన్, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడం వల్ల సిబ్బంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.అదేవిధంగా మే నెల మొత్తం వేసవి సెలవులు ప్రకటించాలని, సంక్షేమ పథకాలు అర్బన్‌రూరల్ తేడా లేకుండా అందరికీ వర్తింపజేయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు ఇస్తున్న మెనూ చార్జీలను తక్షణమే పెంచాలని, ప్రస్తుతం ఉపయోగిస్తున్న యాప్స్ అన్నింటిని సవరించి ఒకే యాప్‌గా మార్చాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ నాలుగు ప్రధాన డిమాండ్లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రకటించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మాధవ స్వామి, రేణుక, ఏష్బిబా, రామలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల బకాయిలు చెల్లించాలని హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి...

హైదరాబాద్//**మార్చి 06 (ఆకాంక్ష)** :రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులు – స్కాలర్ షిప్ ల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నేడు హైదరాబాద్ కలెక్టర్ వద్ద వేలాదిమంది కార్యకర్తలు ముట్టడించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ తదితరులు నాయకత్వం 7వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 8వేల కోట్లుకు వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు. అన్ని స్కీములకు – కాంట్రాక్టుకు వేల కోట్లు ఇస్తూ చదువుకునే విద్యార్థులకు మాత్రం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 50 ఏళ్ల చరిత్రలో స్కాలర్షిప్ చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత దారుణంగా ఇవ్వకుండా అన్యాయం చేయలేదు. ఇది ప్రభుత్వం ఫెయిల్ ర్ అయినట్లు ప్రజలు భావిస్తున్నారని అన్నారు.హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు.ప్రభుత్వం పేద కులాలు చదువుకుంటే ఓర్వలేక స్కీమును నీరుగార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు. బి.సి/రాజ/రా లు చదువు కోవడం పాలక పార్టీలకు ఇష్టం లేదని విమర్శించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్, నిఖిల్ పటేల్, చరణ్, యశ్వంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల..

### అనూజ్ అగ్నిహోత్రికి టాప్ ర్యాంక్...




న్యూఢిల్లీ//**మార్చి 06 (ఆకాంక్ష)** : 2025 సివిల్స్ పరీక్ష ఫలితాలను ఇవాళ యూపీఎస్‌సీ రిలీజ్ చేసింది. అనూజ్ అగ్నిహోత్రి .. సివిల్స్ పరీక్షల్లో టాప్ ర్యాంక్ సాధించినట్లు యూపీఎస్‌సీ పేర్కొన్నది. సుమారు 958 మంది సివిల్ సర్వీసులకు క్వాలిఫై అయినట్లు యూపీఎస్సీ వెల్లడించింది. జనరల్ కేటగిరీలో 317, ఈడబ్ల్యూఎస్ 104, ఓబీసీ 306,ఎస్సీ 158, ఎస్టీ 73 మంది సివిల్స్ సాధించినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన ప్రకటనలో పేర్కొన్నది. టాప్ టెన్ ర్యాంకర్లలో అనూజ్ అగ్నిహోత్రి, రాజేశ్వరి సువి, ఆకాన్ష్ దూల్, రాఘవ్ జున్‌జున్‌వాలా, ఇషాన్ భట్నాగర్, జిన్యా అరోరా, ఏఆర్ రాజా మోహిద్దిన్, పక్షల్ సెక్రట్రీ, ఆస్తా జైన్, ఉజ్వల్ ప్రియాంక్ ఉన్నారు.

## గళం ఎత్తిన గీతం బీసీ హక్కుల కోసం సంస్కృతిక



# గర్జన పాటలతో బీసీ ఉద్యమానికి కొత్త ఊపు...

### సంస్కృతిక శక్తితో చైతన్యం పెంపు అవసరం - ఆర్. కృష్ణయ్య...

హైదరాబాద్//**మార్చి 06 (ఆకాంక్ష)** :బీసీ వర్గాల హక్కుల సాధనలో సంస్కృతిక శక్తి కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్" సంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధనలో చైతన్యోద్యమం అత్యంత కీలకమని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే కేవలం రాజకీయ చర్చలు, తీర్మానాలు సరిపోవని, ప్రజల్లో అవగాహన పెరగాలని పేర్కొన్నారు. ఆ అవగాహనను వేగంగా వ్యాప్తి చేయగల శక్తి సంస్కృతిక రంగానికి ఉందన్నారు.గతంలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాల్లో పాటలు, జానపద కళారూపాలు ప్రజలను సంఘటితం చేశాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఉద్యమ గీతాలు ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. అదే విధంగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రజలకు చేరవేయడంలో కళాకారులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ఉద్యమానికి సంస్కృతిక దిశ ఎంత అవసరమో వివరించారు.ఈకార్యక్రమం లో గుజ్జ సత్యం,నీలం వెంకటేష్,అనంతయ్య,రాజేందర్, మోడీ రందావ్,పగిల్ల సతీష్,నికెల్ పటేల్, బాలయ్య, శివ,ఆంజనేలు తదితరులు పాల్గొన్నారు,.



## కోట్లు ఖర్చుచేసి కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం...

హైదరాబాద్//**మార్చి 06 (ఆకాంక్ష)** : కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులను సైతం తీవ్ర ఇబ్బందుల పాలు చేసింది అని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. పెన్షన్ పెరుగుతుందని ఎదురు చూసిన వృద్ధులకు నిరాశే మిగిలిందని అన్నారు. కోట్లు ఖర్చుచేసి కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ.4,000 పెన్షన్ ఇస్తాం అని హామీ ఇచ్చి గాలికొదిలేసిందని, వికలాంగులకు పెన్షన్ పెంచడానికి చేతులు రాని సిఎం రేవంత్ రెడ్డి కు కేరళ పత్రికల్లో యాడ్స్ ఇవ్వడానికి చేతులు ఎలా వచ్చాయి అని హరీష్ రావు ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ను చెల్లించడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేరళలో మాత్రం తమది అద్భుత పాలన అనే పబ్లిసిటీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ఫేక్ పబ్లిసిటీ కోసం తెలంగాణ ప్రజల సొమ్మును వాడుకుంటున్నారని, ఇతర రాష్ట్రాల్లో తగలెయ్యడానికి మీకే హక్కు ఉంది అని ప్రశ్నించారు. తెలంగాణలో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఖాతా నుంచి కేరళ ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని, కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని కేరళ ప్రజలకు హరీష్ రావు విజ్ఞప్తి చేశారు




# ఖాళీ ఇంటికి రూ.1.99 కోట్ల కరెంట్ బిల్లు...

అమరావతి//**మార్చి 06 (ఆకాంక్ష)** : ఖాళీ ఇంటికి రూ.1.99 కోట్ల కరెంట్ బిల్లు వచ్చిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లాలో జరిగింది. సామర్లకోట ప్రాంతంలోని టిడ్కో కాలనీకి చెందిన దాసరి దుర్గకు కొత్త ఇల్లు ఉంది. ఇప్పటి వరకు గృహ ప్రవేశం చేయలేదు. తాజాగా ఇంటికి విద్యుత్ శాఖ అధికారులు కొత్త విద్యుత్ మీటర్ ఇచ్చారు. ఖాళీ ఇంటికి రూ.1.99 కోట్ల విద్యుత్ బిల్లు రావడంతో దాసరి దుర్గ షాక్ గురయ్యారు. దీనిపై స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఆమె ఫిర్యాదు చేసింది. వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని సాంకేతిక లోపంతోనే కరెంట్ బిల్ ఎక్కువగా వచ్చిందని



## తిరుమలలో టీటీడీ ఈవోగా
# ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకారం...



తిరుమల//మార్చి 06 (ఆకాంక్ష) : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా ముద్దాడ రవిచంద్ర శుక్రవారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈవోగా ఉన్న అశోక్ సింఘాల్‌ను బదిలీ చేయడంతో ఆయన స్థానంలో ముద్దాడ రవిచంద్రను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా తిరుమలలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముద్దాడ రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఈవో దంపతులకు వేదాశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయం ముందర మీడియాతో మాట్లాడిన ముద్దాడ రవిచంద్ర మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో సేవల నిర్వహణకు సంబంధించిన అనేక విషయాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భక్తుల నుండి అనేక సలహాలు, సూచనలు అందుతున్నాయని, వాటిని స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా అన్ని ఏర్పాట్లు చేయడానికి కృషి చేస్తామని ఈవో స్పష్టం చేశారు.

# బేగంపేట వాతావరణ శాఖకు బాంబు బెదిరింపు..
## కలకలం రేపిన మెయిల్...



హైదరాబాద్//మార్చి 06 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలో ఫేక్ బాంబ్ బెదిరింపులు ఇటీవల కాలంలో పెరుగుతుండగా మరోసారి బాంబు బెదిరింపు ఘటన కలకలం రేపింది. హైదరాబాద్ జిల్లా బేగంపేటలోని వాతావరణ శాఖ కార్యాలయానికి అగంతకులు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు పంపడం తీవ్ర ఆందోళనకు గురిచేసింది. తెలుసుకున్న వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 6 గంటల సమయంలో అగంతకులు వాతావరణ శాఖకు మెయిల్ పంపుతూ కార్యాలయంలో బాంబు పెట్టినట్లు హెచ్చరించారు. అయితే కార్యాలయ సిబ్బంది ఉదయం 9:30 గంటల సమయంలో మెయిల్‌ను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై బేగంపేటలోని వాతావరణ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. కార్యాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా పరిశీలనలు నిర్వహించారు. బాంబు బెదిరింపు సమాచారం బయటకు రావడంతో కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, అక్కడికి వచ్చిన ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భద్రతా చర్యలలో భాగంగా కొంతసేపు కార్యాలయ కార్యకలాపాలు నిలిపివేసినట్లు తెలిసింది. ఇటీవల హైదరాబాద్ నగరంలో శంషాబాద్ విమానాశ్రయం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఫేక్ బాంబ్ బెదిరింపులు రావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని మెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# హన్మకొండ జిల్లాలో చైన్ స్నాచింగ్ కలకలం...



హన్మకొండ//మార్చి 06 (ఆకాంక్ష) : హన్మకొండ జిల్లాలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. ఎక్సైజ్ కాలనీలో శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటన స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న సమయంలో ఓ మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు దుండగులు లాక్కొని బైక్‌పై పరారయ్యారు. వివరాల ప్రకారం.. ఎక్సైజ్ కాలనీలో నివాసముంటున్న మామిండ్ల నవ్య శుక్రవారం ఉదయం తన ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా ఇద్దరు దుండగులు బైక్‌పై అక్కడికి చేరుకున్నారు. ఒక్కసారిగా ఆమెకు దగ్గరగా వచ్చి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి వేగంగా పారిపోయారు. అనుకోని ఈ ఘటనతో బాధితురాలు నవ్య ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దుండగులను పట్టుకునేందుకు ఆమె బైక్ వెనుక కొద్దిదూరం వరకు పరిగెత్తినా వారు వేగంగా పరారవడంతో పట్టుకోలేకపోయారు. ఈ ఘటనపై బాధితురాలు మామిండ్ల నవ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఆ ఫుటేజీల్లో నవ్య మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కొని దుండగులు బైక్‌పై పారిపోతుండగా, వారి వెంట నవ్య పరిగెత్తుతున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దుండగులను గుర్తించి త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఇటీవల నగరంలో చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# వేములవాడలో సెక్యూరిటీ గార్డు ఆకస్మిక మృతి....



వేములవాడ//మార్చి 06 (ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో విషాద ఘటన చోటుచేసుకుంది. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఎలవేని ప్రశాంత్ (32) ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు .వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ గురువారం రాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే కరీంనగర్‌కు తరలించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు రాత్రికిరాత్రే ప్రశాంత్‌ను కరీంనగర్‌కు తీసుకెళ్లారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన పరిస్థితి మరింత విషమించి చివరకు మృతి చెందాడు. ప్రశాంత్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడు ప్రశాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆదారంగా ఉన్న ప్రశాంత్ ఆకస్మికంగా మృతి చెందడంతో శాత్రాజుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు, స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# గన్నవరం ఎయిర్‌పోర్టును కమ్మేసిన దట్టమైన పొగమంచు....



విజయవాడ//మార్చి 06 (ఆకాంక్ష) : ఏపీలోని గన్నవరం విమానాశ్రయాన్ని శుక్రవారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేయడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం గంటలపాటు విజిబిలిటీ చాలా తక్కువగా ఉండటంతో పలు విమానాలు గాల్లోనే చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు. ఉదయం వేళ పొగమంచు తీవ్రంగా కమ్ముకోవడంతో రన్‌వే స్పష్టంగా కనిపించకపోవడంతో పైలట్లు ల్యాండింగ్‌కు క్లియరెన్స్ కోసం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ కారణంగా చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, సింగపూర్ నగరాల నుంచి వచ్చిన విమానాలు గన్నవరం విమానాశ్రయం పరిసరాల్లో కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టాయి. ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానానికి విజిబిలిటీ లేక పోవడంతో ల్యాండింగ్‌కు అనుమతి లభించలేదు. దీంతో ఆ విమానాన్ని రాజమండ్రి విమానాశ్రయానికి మళ్లించినట్లు విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. పొగ మంచు కారణంగా విమానాల షెడ్యూల్‌లో కొంత ఆలస్యం చోటుచేసుకుంది. అయితే తర్వాత క్రమంగా పొగమంచు తగ్గడంతో విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయి. విమానాశ్రయ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమానికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం..





గోదావరిఖని//మార్చి 06 (ఆకాంక్ష) : అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులకు సమగ్రంగా అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. మేయర్ మహంకాళి స్వామితో కలిసి పచ్చ జెండా ఊపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తి అవుతాయని, సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతాయని అన్నారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రణాళిక ప్రకారం మార్చి 6 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచడంలో వార్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. వార్డు అధికారులు సమర్థవంతంగా పనిచేస్తే ప్రజా ప్రతినిధులపై భారం తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ సేవలను ప్రతి డివిజన్‌లో సమర్థంగా అందించడంలో వార్డు అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సింగరేణి, ఎన్‌టిపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వలంటీర్లు, విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అందరి సహకారంతో రామగుండం నగరాన్ని పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చడం తన బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, సబ్సిడీ రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"ను రామగుండం నగరంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు రోజువారీ షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ చేపట్టనున్నట్లు చెప్పారు. సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నగరంలోని రహదారులు, కూడళ్లు శుభ్రపరచడం, మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించడం, స్వచ్ఛ వాహనాల మరమ్మత్తులు, కార్యాలయాల శుభ్రత, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల తొలగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 2కే, 5కే రన్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కార్పొరేటర్ తమ డివిజన్‌లో జరుగుతున్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని మేయర్ కోరారు. వార్డు అధికారులు కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమ పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డివిజన్లలో ఉన్న సమస్యలను గుర్తించి నివేదిక రూపొందిస్తే ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మునిసిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ గురువీర, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీయం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లాలో బల్దియా ఉద్యోగి లంచం కేసులో అరెస్ట్...



సికింద్రాబాద్//మార్చి 06 (ఆకాంక్ష) : నగరంలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ బల్దియా ఉద్యోగి ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన సంచలనం రేపింది. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సంతోష్‌ను రూ.35 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయంలోని ఇంజినీరింగ్ విభాగంలో విధులు నిర్వహించిన ఆంజనేయులు తనకు రావాల్సిన సేవా ప్రయోజనాలు (బెనిఫిట్స్) ఇప్పించాల్సిందిగా సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న సంతోష్‌ను సంప్రదించారు. అయితే ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని సంతోష్ డిమాండ్ చేసినట్లు సమాచారం. గత ఆరు నెలలుగా బెనిఫిట్స్ ఫైల్‌ను ముందుకు జరపకుండా తిప్పలు పెట్టిన సంతోష్ నాలుగు రోజుల క్రితం ఆంజనేయులును సంప్రదించి రూ.40 వేల లంచం ఇవ్వాలని కోరాడు. అయితే బాధితుడు రూ.35 వేల వరకు ఇవ్వగలనని చెప్పడంతో ఇద్దరి మధ్య ఆ మొత్తానికి ఒప్పందం కుదిరింది. లంచం డిమాండ్‌తో విసిగిపోయిన ఆంజనేయులు ఈ విషయాన్ని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు పథకం ప్రకారం గురువారం సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో ట్రాప్ నిర్వహించారు. ఆ సమయంలో ఆంజనేయులుతో నుంచి రూ.35 వేల లంచం తీసుకుంటున్న సంతోష్‌ను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అదేవిధంగా సంతోష్ నివాసంలో కూడా తనిఖీలు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ, లంచం స్వీకరిస్తూ పట్టుబడిన సంతోష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్ చేసిన అధికారులపై ప్రజలు భయపడకుండా ఏసీబీని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ ఘటనతో జీహెచ్‌ఎంసీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అవినీతి నిరోధక చర్యల్లో భాగంగా ఏసీబీ అధికారులు ఇలాంటి ట్రాప్‌లు కొనసాగిస్తామని తెలిపారు.

# పొలంలో మృతి చెందిన రైతు బాపు...
## అసలు కారణం తెలుసుకునేందుకు మృతదేహం వెలికితీత...



ఓదెల//మార్చి 06 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల గ్రామంలో రైతు అనుమానాస్పద మృతి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసలు కారణం తెలుసుకునేందుకు అధికారులు మృతదేహాన్ని వెలికితీసి శవ పరీక్ష నిర్వహించారు. గ్రామానికి చెందిన కనికిరెడ్డి బాపు సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ అనంతరం గ్రామంలోని తన వ్యవసాయ భూమిని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 21వ తేదీన వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలానికి వెళ్లాడు. అదే సమయంలో పక్కనే ఉన్న భూమి యజమాని మల్లారెడ్డి ఫోన్ చేసి బాపు పొలంలో పడిపోయి ఉన్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అందుకు వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని చూడగా బాపు కదలకుండా ఉండటంతో గుండెపోటుతో మృతి చెందినట్లు భావించారు. అయితే మృతుడి అరికాలిపై గాయంలాంటి గుర్తు కనిపించడంతో కుటుంబ సభ్యుల్లో అనుమానం వ్యక్తమైంది. అయినప్పటికీ ఆ సమయంలో ఎలాంటి అనుమానాలు లేకపోవడంతో మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తమ వ్యవసాయ భూమిలోనే పూడ్చిపెట్టారు. తరువాత తన భర్త మృతి పై సరైన కారణం తెలుసుకోవాలని మృతుడి భార్య రాజమల్లమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అధికారులు ఘటనపై దృష్టి సారించారు. ఓదెల తహసీల్దార్ ధీరాజ్ కుమార్ సమక్షంలో బుధవారం పంచనామ నిర్వహించి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం ఫోరెన్సిక్ ప్రొఫెసర్ శ్రీలత బృందం మృతదేహంపై శవ పరీక్ష నిర్వహించినట్లు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. శవ పరీక్ష నివేదిక వచ్చిన తరువాతే మృతికి గల అసలు కారణం వెల్లడయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మృతికి గల అసలు కారణం ఏమిటన్నదిపై గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## పరీక్షలకు వెళ్లే విద్యార్థుల భద్రత కోసం స్పెషల్ డ్రైవ్...
### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్ పట్టివేత...
### విద్యార్థులను సురక్షితంగా దింపిన ట్రాఫిక్ పోలీసులు...




గోదావరిఖని//మార్చి 06 (ఆకాంక్ష) : పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని రామగుండం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతంలో శుక్రవారం ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు స్కూల్ బస్సులు, ఆటోలు తదితర వాహనాల్లో ప్రయాణిస్తుండటంతో వాటి భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు, ఎస్సై శ్రీహరి శేఖర్ బృందం కలిసి స్కూల్ బస్సులు, ఆటోలు మరియు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా విద్యార్థులను తీసుకెళ్తున్న వాహనాల డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ఆటో డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో తేలింది. ఆ ఆటోలో పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు ఉన్న విషయం గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్సై శ్రీహరి శేఖర్ స్వయంగా ఆటోను ఆపించి విద్యార్థులను సురక్షితంగా దింపి ఇతర వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు పంపించారు. అనంతరం మద్యం సేవించి వాహనం నడిపిన ఆటో డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ముఖ్య సూచనలు చేశారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ఎక్కే వాహనాలపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, వాహనం నడిపే డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడో లేదో, వాహనం సురక్షితంగా ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు అందరూ సహకరించాలని ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు తెలిపారు.

## కందుల సదాశివ తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..



ఓదెల//మార్చి 06 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కందుల సదాశివ తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, కందుల సదాశివ తండ్రి సామాజిక సేవలో చూపిన అంకితభావం గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన జీవితం సేవా తత్వానికి నిదర్శనమని, కుటుంబ సభ్యులు ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కందుల అశోక్ పటేల్, వంగ రవీందర్, రాజు, ఎర్రయ్య, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలంలో మూడవ రోజు కొనసాగిన
# వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం...



ఓదెల//మార్చి 06 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిపాలనపై పూర్తి అవగాహన కల్పించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధానాలను తెలియజేయడం లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షకులు వార్డు సభ్యులకు పంచాయతీ రాజ్ వ్యవస్థపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పాత్ర ఎంత ముఖ్యమో వివరంగా తెలియజేశారు. గ్రామ ప్రజల అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాల్లో వార్డు సభ్యులు చురుకుగా పాల్గొని ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విధానం, పంచాయతీ పరిపాలన నిర్వహణ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సరైన వినియోగం, గ్రామ సభల నిర్వహణ విధానాలపై కూడా వార్డు సభ్యులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాల పురోగతికి తోడ్పడాలని శిక్షకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి. అనిల్ రెడ్డి, శిక్షకులు, మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం ద్వారా వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని అధికారులు తెలిపారు. ఐదు రోజులపాటు కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత మరియు సమర్థత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ వేడుకల కరపత్రం ఆవిష్కరణ...



ఓదెల//మార్చి 06 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుక్రవారం ఆవిష్కరించారు. క్యాడర్ ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించి రూపొందించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే తన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత, వారి హక్కుల పరిరక్షణ, సమాజంలో మహిళల స్థాయిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్యాడర్ ఎన్‌జీఓ కార్యదర్శి గజ్జెల్లి సతీష్, కార్యక్రమ కో-కన్వీనర్ వనితతో పాటు క్యాడర్ ఎన్‌జీఓ సిబ్బంది పాల్గొన్నారు.

### నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా

## జాతీయ దంత వైద్యుల దినోత్సవం నిర్వహణ...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాను దంత వైద్యుడిగా సేవలు అందిస్తున్నానని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. శరీర ఆరోగ్యానికి నోటి ఆరోగ్యం చాలా ముఖ్యమని, గుండె, ప్రేగులు వంటి ఇతర ప్రధాన ఆపరేషన్లు చేయడానికి ముందు కూడా దంత వైద్యుల సూచనలు తీసుకోవడం అవసరమని తెలిపారు. చిన్నపిల్లలలో ముఖ్యంగా నవజాత శిశువులలో వచ్చే పండ్ల తొలగింపులో దంత వైద్యుల సేవలు ఎంతో అవసరమని చెప్పారు. నోటిలో పండ్లు ఆరోగ్యంగా ఉంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే స్వయంగా రోగులను పరీక్షించి దంత వైద్య సేవలు అందించారు. అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమాదేవి, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, దంత విభాగపు అధిపతి డాక్టర్ శైలజ, సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ డాక్టర్ రవిశంకర్, దంత వైద్యులు డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రోహిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, సింధుజా, సునీత, ఆసుపత్రి ఏ.డి. వసంత్, ఇతర కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 11న ఉచిత కంటి చికిత్స శిబిరం..

నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీన ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడనుంది. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో ఉన్న శోభ ఆప్టికల్ వద్ద బుధవారం ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి. శివారెడ్డి వెల్లడించారు. ఈ శిబిరంలో రోగులకు కంటి సంబంధిత సమస్యలపై పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కంటి ముత్యబిందు సమస్యతో బాధపడుతున్న రోగులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అలాంటి రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎనుగొండలో ఉన్న లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి అక్కడ ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరానికి హాజరయ్యే రోగులకు అవసరమైన రక్తపరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించించుకోవాలని ఆయన సూచించారు. శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా రేషన్ కార్డు జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9440454284, 8106333324 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

### ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా

## 'సాత్వికోత్తమా!' శతక ఆవిష్కరణ...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రముఖ కవయిత్రి, అవధానిని శ్రీమతి చుక్కాయపల్లి శ్రీదేవి రచించిన 'సాత్వికోత్తమా!' శతక గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శతక పద్యాల ప్రాముఖ్యతను వివరించారు. శతకంలోని కొన్ని పద్యాలను చదువుతూ వాటి భావగర్భితతను రసవత్తరంగా సమీక్షించి సభికులను ఆకట్టుకున్నారు. తెలుగు సాహిత్యంలో శతకాలకు ప్రత్యేక స్థానం ఉందని, రచయిత్రి శ్రీదేవి ఆ సంప్రదాయాన్ని మరింత సమృద్ధిగా నిలబెట్టారని పేర్కొన్నారు. రచయిత్రి శ్రీమతి చుక్కాయపల్లి శ్రీదేవి తన ద్వితీయ కుమారుడు సాత్వికోత్తం పేరిట 'సాత్వికోత్తమా!' అనే మకుటంతో ఈ శతకాన్ని రచించినట్లు తెలిపారు. శతకానికి అనుబంధంగా ఒకే రోజు నిర్వహించిన 23 అష్టావధానాలు, అలాగే ఒకే రోజు చేసిన శతావధానంలో పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు వివిధ ఛందస్సుల్లో ఇచ్చిన సమాధానాలను గ్రంథరూపంలో సమగ్రంగా పొందుపరచడం విశేషమని ఆయన కొనియాడారు. అవధానం మనిషి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంపొందించే గొప్ప సాహిత్య కళ అని, ప్రశ్నకర్తలు అడిగే క్లిష్టమైన ప్రశ్నలకు వెంటనే వారు సూచించిన ఛందస్సులో సమాధానం ఇవ్వడం శ్రీదేవి మేధస్సుకు నిదర్శనమని పేర్కొన్నారు. అవధానం తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని, సంప్రదాయ వైభవాన్ని ప్రపంచానికి తెలియజేసే అపూర్వమైన కళ అని ఆయన అన్నారు. రచయిత్రి శ్రీమతి చుక్కాయపల్లి శ్రీదేవి మాట్లాడుతూ తన కుమారుని వివాహ మహోత్సవం సందర్భంగా ఈ శతకాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గ్రంథం తెలుగు సాహిత్యాభిమానులకు ఉపయోగ పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాడభూషి రవికుమార్, శ్రీభవ, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు ప్రముఖ కవయిత్రి రావూరి వనజ, కార్యదర్శి శాంతా రెడ్డి, కోశాధికారి మేకల అనురాధ, జయ లక్ష్మమ్మ, జ్ఞాన ప్రసూన శర్మ, అడ్వకేట్ కృష్ణ తదితర సాహితీవేత్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కవులు రచయిత్రి శ్రీదేవి గారిని ఘనంగా సన్మానించారు.

### రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని

## సన్మానించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...



గోదావరిఖనిటౌన్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం అనంతరం ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజా ప్రతినిధులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌తో కలిసి మేయర్ మహంకాళి స్వామి మంత్రిని కలిసి ఆశీస్సులు కోరారు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మహంకాళి స్వామికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రామగుండం నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో మేయర్ సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. మేయర్ మహంకాళి స్వామి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నగరాభివృద్ధి పనులు చేపట్టేందుకు అన్ని వర్గాల సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు విజయరమణ రావు, ఆది శ్రీనివాస్, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం...

### డీఈఓ ఏ. రమేష్ కుమార్..



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 06 (ఆకాంక్ష) :** జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాల పరిధిలోని చేగుంట, ఎంఆర్పీ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో బోధన విధానం, విద్యార్థుల హాజరు, బోధనా సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ప్రాథమిక స్థాయి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాలను సాధించి, తరగతి స్థాయి సామర్థ్యాలను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేయడానికి జాతీయ స్థాయిలో ఈ నెలలో నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎస్ పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల జవాబు పత్రాలను కూడా ఆయన పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను విశ్లేషించి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థిని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో పరిశుభ్రత కార్యక్రమానికి శ్రీకారం...



నాగర్‌కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్‌కర్నూల్ జిల్లాలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ కార్మికులతో కలిసి స్వయంగా చీపురు పట్టి పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మొదటి థీమ్‌గా "పరిశుభ్రత"ను అమలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. నేటి నుండి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ కలిసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. కార్యాలయ పరిసరాలు, గదులు, రికార్డు గదులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ఫైళ్లను ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. మురికి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని శుభ్రం చేయాలని సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మురుగు కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రతతో పాటు పరిపాలనలో వేగం పెంచేందుకు ఫైల్స్ క్లియరెన్స్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికుల సేవలను కలెక్టర్ అభినందిస్తూ సమాజ ఆరోగ్య రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమేష్ కుమార్, శ్రీరాములు, ఇతర అధికారులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ విద్యార్థులకు కరాటే శిక్షణ తరగతులు...



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని పాలెం ప్రాంతంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన స్థానం క్రీడా మైదానంలో శుక్రవారం పాలిటెక్నిక్ విద్యార్థులకు కరాటే శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో సుమారు 110 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్. కృష్ణ మాట్లాడుతూ కరాటే వంటి యుద్ధకళలు యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చరణ్ తేజ్ మాట్లాడుతూ కరాటే శిక్షణ విద్యార్థులలో శారీరక చురుకుదనం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సరిత మాట్లాడుతూ కరాటే విద్యార్థులకు ఆత్మరక్షణ నైపుణ్యాలను అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవడేలా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్...



జడ్చర్ల//**మార్చి 06 (ఆకాంక్ష) :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజక వర్గంలోని ఉర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బక్క మన్యం గారి తండ్రి శుక్రవారం అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామానికి చేరుకున్న వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యుల దుఃఖంలో తాము కూడా భాగస్వాములమని తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కుటుంబ సభ్యుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఇలాంటి సమయంలో అందరూ కలిసి కుటుంబానికి అండగా నిలవడం అవసరమని అన్నారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కూడా మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి వారి బాధను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్, తాడెం చిన్న, తాడెం శ్రీను తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ం

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెక్కుల పంపిణీ...

### ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యా అభ్యున్నతికి అందిస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో భాగంగా విడుదలైన ఇఖీ చెక్కులను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాలలో చదువుతున్న రాజ, దీజ మరియు మైనారిటీ విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా ఫీజు రీయింబర్స్మెంట్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఉపయోగపడే స్థాయికి చేరుకోవాలని సూచించారు. పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల సమీపంలోని బస్ స్టాప్ వద్ద బస్సులు ఆగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి సంబంధిత డీఎంకు ఫోన్ చేసి కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు అక్కడ ఆగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఎమ్మెల్యే తండ్రి గౌరవనీయులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కూచుకుళ్ల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించారని గుర్తుచేశారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపుతూ వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ గ్రామంలో దేవాలయ నిర్మాణానికి భూమి పూజ...

### ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి..



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం పర్వతాపూర్ గ్రామంలో శ్రీ చెన్నరాయుడు దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు దేవాలయాల అభివృద్ధి ఎంతో అవసరమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. పర్వతాపూర్ గ్రామంలో శ్రీ చెన్నరాయుడు దేవాలయ నిర్మాణం ప్రారంభం కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్ల ప్రారంభంతో రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేరా శ్రీను, మాజీ ఎంపీపీ పర్వతాలు, రేనయ్య యాదవ్, మామిళ్లపల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిడీకే11 గని అధికారిణి అల్లం నవ్య శ్రీకు నారి శ్రమశక్తి అవార్డు...



గోదావరిఖని//**మార్చి 06 (ఆకాంక్ష) :** జిడీకే11 బొగ్గు గనిలో విధులు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్న అధికారిణి అల్లం నవ్య శ్రీకు ప్రతిష్టాత్మకమైన నారి శ్రమశక్తి అవార్డు లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న కలకత్తాలో నిర్వహించే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు. జిడీకే11 గనిలో గ్రాడ్యుయేట్ మైనింగ్ ఇంజనీర్ ఈ3 హోదాలో పనిచేస్తున్న అల్లం నవ్య శ్రీ అంచెలంచెలుగా ఎదిగి మైన్స్ మేనేజర్ సర్టిఫికేట్‌ను సాధించడంతో పాటు రెస్క్యూ శిక్షణను కూడా పొందారు. గనిలో అవసరమైన సమయంలో ఉత్పత్తి షిఫ్ట్‌లను సమర్థంగా నిర్వహిస్తూ కంటిన్యూయస్ మైనర్ విభాగం మొదటి షిఫ్ట్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గనిలో స్ట్రాటా కంట్రోల్ అధికారికి విశ్వసనీయంగా సహకరిస్తూ, ప్యానెల్ సాధారణ షిఫ్ట్ పనుల్లో ప్యానెల్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. కంటిన్యూయస్ మైనర్ విభాగానికి సహాయపడుతూ జనరల్ షిఫ్ట్ సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు మరియు ఇతర ఉద్యోగులతో కలిపి సుమారు 200 మంది సిబ్బందిని సమర్థంగా నిర్వహిస్తున్నారు. ప్రతి షిఫ్ట్‌లో సుమారు 300 టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తూ దాదాపు 40 మంది సిబ్బందిని ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంచుతున్నారు. భూగర్భ గనుల్లో పురుషులతో సమానంగా పనిచేస్తూ యంత్రాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, స్ట్రాటా పర్యవేక్షణ, ఉత్పత్తి మరియు ఉత్పాదకత, గ్యాస్ డిటెక్షన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో చురుకుగా పాల్గొంటూ సీపీఆర్, ప్రథమ చికిత్సలలో శిక్షణ పొందిన మహిళా ఉద్యోగినిగా నిలిచారు. గనుల్లో పనిచేసే మహిళలకు అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 2019 నుండి 2024 వరకు భూగర్భ బొగ్గు గనుల్లో వివిధ స్థాయిలలో ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన నవ్య శ్రీ, గెయిన్‌వెల్ కామోసేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో కూడా పని చేసిన అనుభవం ఉంది. వారి కృషి, నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని నారి శ్రమశక్తి అవార్డు గ్రహీతగా ఎంపిక చేసినందుకు ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్ అభినందనలు తెలిపారు. గనుల రంగంలో మహిళల ప్రతిభకు అల్లం నవ్య శ్రీ నిలువెత్తు ఉదాహరణగా నిలిచారని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

### నాగర్ కర్నూల్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి,

## షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...



నాగర్ కర్నూల్//**మార్చి 06 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి, తాడూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందించిన ఆర్థిక సహాయానికి ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.